





అభివృద్ధికి సహకరించాలని మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

జగన్ పాలనలో ఆర్థిక విధ్వంసం

- చంద్రబాబు హయాంలో అభివృద్ధి, సంక్షేమం
- పర్చూరు సభలో మంత్రి పయ్యావుల కేశవ్

పర్చూరు, జూలై 25 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. మండలంలోని పర్చూరు, నాగులపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలసి మంత్రి పర్యటించారు. పర్చూరు నెర్రెపాకాలనీలో రూ.కోటితో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందజేశారు. స్వయం సహాయక సంఘాలకు రూ.4 కోట్ల స్త్రీనిధి చెక్కులు, 145 మందికి రూ.85 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. అగ్రికల్చర్ డ్రోన్‌ను మంత్రి పయ్యావుల, ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. అనంతరం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గాడిన పెడుతున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమం దిశగా రాష్ట్రంలో పాలన సాగుతుందన్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడం చంద్రబాబుకే సాధ్యమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పొగాకు రైతులను ఆదుకునేందుకు మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గ్లోరియా, స్పెషల్ ఆఫీసర్ లవన్న, ఏఎంసీ చైర్మన్ గుంజి వెంకట్రావు, వైస్ చైర్మన్ శంకరశెట్టి చిరంజీవి, పార్టీ మండల అధ్యక్షులు షేక్. షంషుద్దీన్, నాయుడు హనుమంతురావు, పొద వీరయ్య, నల్లపనేని రంగయ్య చౌదరి, తాటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

తల్లికేనా వందనం



అర్హత ఉన్న అదృష్టం లేదు

గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మా కుమారుడు గౌతమ్ మణికంఠ 2వ తరగతి చదువుతున్నాడు. 2022లో భార్య చనిపోయింది. అప్పటి నుంచి నా సంరక్షణలో కుమారుడు ఉన్నాడు. తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని జూన్‌లో అర్జీ పెట్టుకున్నాను. అయితే ఇంతవరకు ఎలాంటి స్పందన రాలేదు. ప్రభుత్వం ఈ పథకాన్ని తమ లాంటి వారికి కూడా అమలు చేయాలి.

- పద్మారావు, పోతుమర్రు

కుటుంబంలో బడికి వెళ్లే పిల్లలు ఎందరు ఉన్నా.. అందరికీ తల్లికి వందనం ఇస్తామని సూపర్ సిక్స్‌లో కూటమి ప్రభుత్వం ప్రకటించింది. చెప్పి నట్లుగానే గత నెలలో తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వం వర్తింప చేసింది. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఐదుగురు పిల్లలు ఉన్న తల్లుల ఖాతాల్లో కూడా తల్లికి వందనం నగదు జమ చేశారు. చెప్పినట్లుగానే నగదు జమ అవడంతో ఆయా కుటుంబాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. అయితే వివిధ కారణాల వల్ల తల్లులు దూరమైన పిల్లలు ఈ అదృష్టానికి నోచుకోలేక పోయారు. తల్లి మృతి చెందిన పిల్లలు తండ్రులు, అమ్మమ్మ, నానమ్మల ఆశ్రయంలో ఉంటూ బడికి వెళ్తున్నా వారికి తల్లికి వందనం పథకం అమలు కాలేదు. ఈ పరిస్థితుల్లో తల్లి లేని పిల్లలకూ అంటే తండ్రులకూ ఈ పథకాన్ని వర్తింప చేయాలని పలువురు ఆయా సచివాలయాల్లో, తహసీల్దార్, కలెక్టర్ గ్రీవెన్స్‌ల్లో అర్జీలు అందజేస్తున్నారు.

- తల్లి మృతి చెందిన పిల్లలకు అందదా
- తండ్రులకూ వర్తింప చేయాలని గ్రీవెన్స్‌లో అర్జీలు

వేమూరు, జూలై 25 (ఆంధ్రజ్యోతి): గత ఎన్నికల ప్రచారంలో చెప్పినట్లుగా కూటమి ప్రభుత్వం గత నెలలో తల్లికి వందనం పథకం అమలు చేసింది. కుటుంబంలో ఎంతమంది



విద్యార్థిని అనన్యతో తండ్రి రజనీకాంత్

పిల్లలు ఉన్నా వారందరికీ రూ.13 వేలు చొప్పున నగదు జమచేసింది. అయితే అన్ని అర్హతలు ఉన్నా కేవలం తల్లి మృతి చెందిన కారణంగా పలువురు పిల్లలకు ఈ పథకం అమలు కాలేదు. తల్లి దూరమైనా వారి సంతానం తండ్రి వద్ద ఆశ్రయం పొందుతుంటోంది. అయితే ఈ పథకానికి అర్హత తల్లి పేరుతో బ్యాంకు ఖాతా ఉండటంతో తండ్రి ఆశ్రయంలో ఉంటున్న పిల్లలకు నగదు జమ కాలేదు. తల్లి లేని విద్యార్థులకు తండ్రి బ్యాంకు ఖాతాల ద్వారా పథకాన్ని వర్తింపజేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రకారం సాయం అందించాల్సి ఉండగా ఆ విషయాన్ని ప్రభుత్వం మరిచింది. అనర్హుల జాబితాలో తమ పిల్లల పేర్లు చూసుకున్న వారు, నగదు జమ కాని తండ్రులు గ్రీవెన్స్ ద్వారా అర్జీలు దాఖలు చేశారు. అయితే రెండో విడత ఈ నెల 10న పలువురికి నగదు జమ చేశారు. ఇందులోనూ నగదు జమ కాకపోవడంతో తండ్రులు నిరాశకు గురయ్యారు. గ్రీవెన్స్‌ల్లో తాము ఇచ్చిన అర్జీలకు స్పందన లేకపోవడంపై

(మిగతా 6వ పేజీలో)

బైపాస్.. జటిలం

- 167ఏ రహదారి భూసేకరణలో ప్రతిష్టంభన
- పరిహారంపై రైతులను ఒప్పించిన రెవెన్యూ అధికారులు
- లిఖిత పూర్వక హామీపై సానుకూలంగా స్పందించని హైవే అథారిటీ

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

బాపట్ల జిల్లా ఓడరేవు - పల్నాడు జిల్లా పొందుగల 167ఏ జాతీయ రహదారి నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. రహదారి పనులు బాపట్ల జిల్లా పరిధిలో వేగవంతంగా జరుగుతుండగా పల్నాడు జిల్లాలో భూసేకరణ సమస్య కారణంగా పనులు నిలిచిపోయాయి. నరసరావుపేట బైపాస్ మినహా మిగతా ప్రాంతాల్లో భూసేకరణ ప్రక్రియ దాదాపు పూర్తి కావచ్చింది. జాతీయ రహదారుల సంస్థ(ఎన్‌హెచ్) ఆధ్వర్యంలో రెండు ప్యాకేజీలుగా పనులు చేపట్టగా ప్యాకేజి ఒకటిలో పనులు చురుగ్గా సాగుతున్నాయి. అయితే నరసరావుపేట బైపాస్‌కు భూసేకరణ విషయంలో అధికార యంత్రాంగం, రైతుల మధ్య వివాదం కొనసాగుతోంది. బాధిత రైతులు, స్థల యజమానులు హైకోర్టును ఆశ్రయించడంతో ఐదేళ్లుగా భూసేకరణ నిలిచిపోయింది. అయితే ఇటీవల బైపాస్‌కి అవసరమైన 279.16 ఎకరాలకు సంబంధించి పరిహారంపై రెవెన్యూ అధికారులు సూచించిన పరిహారానికి రైతులు అంగీకరించారు. నరసరావుపేట పట్టణ పరిధిలో ఉన్న వ్యవసాయ భూమికి రిజిస్ట్రేషన్ విలువపై రెండు రెట్లు, జొన్నలగడ్డ, కేసానుపల్లి, రావిపాడు, గుంటగర్లపాడు గ్రామాల పరిధిలోని భూములకు రెండున్నర రెట్లు పరిహారం చెల్లిస్తామని రెవెన్యూ అధికారులు బాధిత రైతులను ఒప్పించారు. ఇళ్ల స్థలాలకు గజానికి రూ.19,000, రహదారికి లోపల ఉన్న ఇళ్ల స్థలాలకు రూ.16,000 చెల్లిస్తామని ఆ సమావేశంలో ఆర్డీవో తెలిపారు. ఈ మేరకు భూములు, ఇళ్ల స్థలాలు కోల్పోయే వారి నుంచి సంబంధిత పత్రాలను రెవెన్యూ అధికారులు స్వీకరించారు. అయితే హైవే అథారిటీ అధికారుల నుంచి సానుకూలత కానరావడం లేదు.

లిఖిత పూర్వక హామీపై రైతుల పట్టు

రెవెన్యూ శాఖ తెలియజేసిన ప్రకారం పరిహారం చెల్లిస్తే భూములు ఇస్తామని బాధిత రైతులు చెబుతున్నారు. పరిహారం ఎంత చెల్లిస్తారో లిఖిత పూర్తకంగా ఒప్పంద పత్రాలు రాసిస్తేనే తాము కోర్టులో పిటిషన్లను ఉపసంహరించు కుంటామంటున్నారు. అయితే పరిహారంపై లిఖిత పూర్వకంగా తాము హామీ ఇవ్వలేమని రెవెన్యూ అధికారులు చెప్తున్నారు. హైవే అథారిటీ అధికారులకు సమాచారం ఇచ్చామంటున్నారు. ఈ నేపథ్యంలో కోర్టులో పిటిషన్లను ఉపసంహరించుకునేందుకు రైతులు అంగీకరించడంలేదు. రైతులు కోర్టులో వేసిన కేసును ఉపసంహరిస్తేనే భూసేకరణ ముందుకు సాగే పరిస్థితి నెలకొంది.

మెడికిల్ ప్రాక్టీషనర్లు

- ప్రాణాలపైకి తెస్తోన్న ఆర్ఎంపీల వైద్యం
- నిబంధనలకు విరుద్ధంగా అన్ని జబ్బులకు చికిత్సలు

జ్వరం అని వెళ్తే ఊపిరిపోయింది..

ఇటీవల తెనాలి ప్రాంతంలో చిరు వ్యాపారి అయిన ఓ మహిళ జ్వరం, ఒళ్లు నొప్పులు ఉన్నాయని స్థానిక ఆర్ఎంపీని ఆశ్రయించారు. రెండు ఇంజక్షన్లు చేయగా జ్వరం, నొప్పులు మాయమయ్యాయి. మరుసటి రోజు మళ్లీ జ్వరం వచ్చింది. తిరిగి ఆర్ఎంపీని సంప్రదించగా ఇంజక్షన్లు ఇచ్చారు. ఇలా నాలుగురోజులు చేశారు. రోగి మరింత నీరసించి పోగా బంధువులు ఆర్ఎంపీని నిలదీయడంతో పెద్దాసుపత్రికి వెళ్లమని సలహా ఇచ్చాడు. దీంతో జిల్లా ప్రభుత్వవైద్యశాలను సంప్రదించగా వైద్యులు పరీక్షలు చేసి డెంగ్యూ జ్వరంగా గుర్తించారు. అయితే అప్పటికే ప్లేట్‌లెట్స్ 25 వేలకు పడిపోవడంతో గుంటూరుకు తరలించారు. జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది.



రేపల్లె, జూలై 25 (ఆంధ్రజ్యోతి): ప్రథమ చికిత్స మాత్రమే చేయాల్సిన రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లు(ఆర్ఎంపీలు) ఎంబీబీఎస్, ఎంఎస్ వైద్యుల తరహాలో వైద్యం అందిస్తున్నారు. వైద్య సలహాలకే పరిమితం కావాల్సిన వారు ఒక్క శస్త్ర చికిత్సలు మినహా మిగిలిన అన్ని తరహా చికిత్సలు చేస్తున్నారు. ప్రైవేటు వైద్యశాలల్లో దోపిడీ తట్టుకోలేక, ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యంపై అనుమానంతో పలువురు సామాన్యులు, మధ్య తరగతి వారు ఎక్కడి కక్కడ అందుబాటులో ఉన్న ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అవకాశంగా ఆర్ఎంపీలు రెచ్చిపోతున్నారు. మిడిమిడిజ్ఞానంతో అందిస్తున్న వైద్యం చివరకు రోగుల ప్రాణాలపైకి తెస్తోంది. జ్వరం అని వచ్చే రోగులకు సాధారణ వైద్యం అందిస్తూ పిండేసుకుంటున్నారు. చివరకు అది డెంగ్యూ, మలేరియా జ్వరాలను తేలేసరికి బాధితులు ప్రాణాలు కోల్పోతున్నారు. జిల్లా పరిధిలో మారుమూల గ్రామం నుంచి జిల్లా, మున్సిపల్ కేంద్రాల్లో పలువురు ఆర్ఎంపీలుగా అవతారం ఎత్తి ఏ రోగానికైనా చికిత్సలు అందిస్తున్నారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరగా చికిత్సల పేరుతో రకరకాల ఇంజక్షన్లు చేస్తూ, సెలైన్లు ఎక్కిస్తూ, స్టెరాయిడ్స్ వినియోగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఎంతకీ రోగం తగ్గకపోవడంతో (మిగతా 6వ పేజీలో)



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జె.వెంకటమురళి

విపత్తులపై అప్రమత్తంగా ఉండాలి

తుఫాన్ హెచ్చరికలపై అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

బాపట్ల, జూలై 25 (ఆంధ్రజ్యోతి): తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో విపత్తులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ వెంకటమురళి అధికారులను ఆదేశించారు. విపత్తు నిర్వహణ, నిర్మూలనా ప్రణాళికపై జిల్లా, మండల స్థాయి అధికారులతో కలెక్టరేట్‌లో శుక్రవారం కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎగువ ప్రాంతాల్లో అధికంగా వర్షాలు కురుస్తున్నందున కృష్ణానదికి వరదలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కరకట్టపై నివాసం ఉంటున్న గృహాలపై సర్వే చేయాలన్నారు. కరకట్టకు గండ్లు పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక, కంకర బస్తాలు సిద్ధం చేసుకుని కట్టను బలోపేతం చేయాలన్నారు. నిత్యావసర సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. తీరానికి 10 కిలో మీటర్ల మేర తుఫాన్ ప్రభావం చూపే అవకాశం ఉందని, గర్భిణులు, వృద్ధులు, దీర్ఘకాల వ్యాధిగ్రస్తులు, చిన్నారుల వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పునరావాస కేంద్రాల ఏర్పాటు, గ్యాస్ సిలెండర్, డీజీల్, కిరోసిన్, జనరేటర్లు, చెట్లు తొలగించడానికి యంత్రాలను కూడా సిద్ధం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి జేసీ గంగాధర్‌గౌడ్ పాల్గొన్నారు.



వైసీపీ నిర్వాకంతో సింగపూర్‌తో దెబ్బతిన్న సంబంధాలు

- రాజధాని పర్యటనలో మంత్రి నారాయణ 6

వైసీపీ పాలనలో ఆర్టీసీ అధోగతి

- పునరుత్తేజంతో సంస్థ అభివృద్ధికి చర్యలు
- బాపట్లలో మోడల్ బస్టాండ్, స్టేడియం నిర్మాణం
- రాష్ట్ర రవాణా, క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

బాపట్ల, జూలై 25 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆర్టీసీ అధోగతిపాలైందని రాష్ట్ర రవాణా, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. బాపట్ల ఆర్టీసి డిపోను శుక్రవారం మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ డిపోలకు కొత్తబస్సులతో పాటు బస్టాండ్లలో ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలపై దృష్టి సారించామన్నారు. పునరుత్తేజంతో ఆర్టీసీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆర్టీసీకి పూర్వవైభవం వస్తుందన్నారు. బాపట్ల డిపోకు 20 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయన్నారు. బాపట్ల డిపోను మోడల్ బస్టాండ్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. కూటమి వచ్చాక కార్గో సర్వీస్‌లు అందుబాటులోకి తేవడంతోపాటు కార్పొరేషన్ కంటే మెరుగైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్మికుల పక్షపాతిగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వచ్చే నెల 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేస్తామని చెప్పారు. జిల్లా కేంద్రమైన బాపట్లలో 7.2 ఎకరాల్లో అధునాతన హంగులతో స్టేడియం నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ బాపట్ల డిపోలో మోడరన్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కోరారు. డిపోకు 12 బస్సులు కావాలన్నారు. బెంగళూరు, హైదరాబాద్, తిరుపతిలకు సర్వీస్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఉత్తమ సేవలందించిన కార్మికులకు మంత్రి ప్రశంసపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, ఇన్‌చార్జి జేసీ జి.గంగాధర్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ జీ.రఘునాథరెడ్డి, ఆర్టీసీ ఈడీ నాగేంద్ర ప్రసాద్, ఆర్ఎం డి.సామ్రాజ్యం, డీఎం బి.శ్రీమన్నారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండమూది బంగారుబాబు, పరిశీలకుడు బి.శివసాంబిరెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, తహసీల్దార్ షేక్.సలీమా, ఆర్టీసీ యూనియన్ నాయకులు అన్నం నాగేశ్వరరావు, సాంబయ్య, బీటీ వలి, టి.రజని తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

వీడిన చిక్కుముడులు

- కొత్తపేట పంచాయతీ ఎన్నికలకు సిద్ధం
- పలు కారణాలతో 2018లో ఎన్నికలకు ఆటంకం
- 13 ఏళ్ల తర్వాత పంచాయతీలో ఎన్నికల పండుగ

చీరాల, జూలై 25 (ఆంధ్రజ్యోతి): వేటపాలెం మండలం కొత్తపేట పంచాయతీ ఎన్నిక చిక్కుముడులు వీడాయి. కోర్టు ఆదేశాల నేపథ్యంలో వచ్చే నెలలో ఎన్నికలకు అధికారులు సిద్ధమవుతున్నారు. 2018లో ఎన్నికలు జరగాల్సి ఉండగా అనివార్య కారణాలతో ప్రక్రియ వాయిదా పడింది. అదే సమయంలో పరిపాలనా సౌలభ్యం కోసం పునర్విభజనకు అధికారులు ప్రతిపాదనలు చేశారు. ఈ క్రమంలో 2019లో విభజన, కలుపుకోవడం అడ్డదిడ్డం గా జరిగింది. ఈ క్రమంలో పట్టణానికి సమీపంలో ఉండే కొత్తపేట మూ డు ముక్కలైంది. కొత్తపేటలోని ప్రసాద్‌నగర్‌లో కొంత భాగం, రోశయ్య కాలనీ, ప్రతిభభారతినగర్, వడ్డెర సంఘం ప్రాంతాలను సుదూరంగా ఉండే పాపాయిపాలెంలో కలిపారు. భౌగోళికంగా వాడరేవు పంచాయతిలో ఉన్న కీర్తివారిపాలేన్ని ఐదు కిలో మీటర్లు దూరంలో ఉన్న బుర్లవారిపాలెంలో అనుసంధానం చేశారు. ఇందుకు సంబంధించి 2019 డిసెంబరులో అధికారులు ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ఆ తర్వాత 2020లో ఎన్నికల నోటిఫికేషన్ కూడా జారీ చేశారు. దీంతో ఆగ్రహించిన కీర్తివారిపాలెం మాజీ పీడీసీసీ బ్యాంకు మాజీ డైరక్టర్ గడ్డం శ్రీనివాసరావు, కొత్తపేట



మాజీ సర్పంచ్ చుండూరి వాసులు కోర్టులో వేర్వేరుగా రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఆయన జోక్యంతో అప్పట్లో ఎన్నికలు నిలిచాయి. పాత పద్ధతిలోనే గ్రామాలను ఉంచి ఎన్నికలు జరపాలని నాలుగు నెలలకే తీర్పు ఇచ్చింది. అయితే అప్పటి పాలకులకు గెలుపు ధీమా లోపించడంతో ఎన్నికలకు వెళ్లలేదు. ఈ క్రమంలో తాజాగా గ్రామస్థులు కోర్టును ఆశ్రయించగా కోర్టు ఆదేశాలతో ఎన్నికలకు అధికారులు సన్నద్ధమయ్యారు. ఇప్పటికే ఓటరు పబ్లికేషన్ జరిగింది. నోటిఫికేషన్ త్వరలో రానున్నట్లు అధికారులు చెబుతున్నారు. 13 సంవత్సరాల తర్వాత గ్రామంలో ఎన్నికల పండుగ వాతావరణం నెలకొననున్నది.

ఆర్థిక సంఘం నిధులు నై..

2013 నుంచి కొత్తపేట పంచాయతీలో ఎన్నికలు జరగలేదు. ఇదేవిధంగా నియోజకవర్గ పరిధిలో మేజర్, చిన్న పంచాయతీలకు కలుపుకుని సుమారు రూ.100 కోట్ల ఆర్థిక సంఘం నిధులు ఆగిపోయాయి. నిధులు లేకపోవడంతో తాగునీటి వసతులు సహా ఇతర మౌలిక వసతులు సైతం కనుమరుగై ప్రజలు అల్లాడారు. రహదారుల మరమ్మతులతో పాటు విద్యుత్ దీపాల వెలుగులకు ఆయా గ్రామాలు నోచుకోలేదు.

గ్రానైట్ లారీల డ్రైవర్లపై కేసులు

దాచేపల్లి, జూలై 25 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా తరలిస్తున్న గ్రానైట్ లారీలను పట్టుకోవడానికి వచ్చిన కమర్షియల్ ట్యాక్స్ అధికారులను అడ్డుకున్న లారీ డ్రైవర్లపై కమర్షియల్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ ఈమని విజయభాస్కర్‌రెడ్డి శుక్రవారం దాచేపల్లి పోలీస్‌స్టేషన్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 18న రాష్ట్ర సరిహద్దు తంగెడ వద్ద పన్నులు చెల్లించకుండా తరలి వెళ్తున్న గ్రానైట్ లారీలను కమర్షియల్ ట్యాక్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. బిల్లులు చూపాలని లారీ డ్రైవర్లను కోరగా.. అధికారులతో వారు వాదనకు దిగారు. దీంతో కమర్షియల్ ట్యాక్స్ సిబ్బంది జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వడంతో.. పోలీసులు తంగెడ రాష్ట్ర చెక్ పోస్టు వద్దకు చేరుకొని లారీలను నడికుడి వ్యవసాయ మార్కెట్ యార్డుకు తరలించారు. కమర్షియల్ ట్యాక్స్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదుతో దాచేపల్లి ఎస్ఐ సౌందర్‌రాజన్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

తురకా కిశోర్‌పై..
హత్యాయత్నం కేసు నమోదు

మాచర్ల రూరల్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అనుచరుడు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ తురకా కిశోర్‌పై మాచర్ల రూరల్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. మండలంలోని ముత్యాలంపాడుకు చెందిన టీడీపీ నేత సంచుల నాగేశ్వరరావుపై 2023 ఏప్రిల్‌లో కిశోర్, శీలం శ్రీహరినాథరెడ్డి మరికొందరితో కలిసి మారణాయుధాలతో దాడి చేశారు. ఆ సమయంలో పోలీసులు నాగేశ్వరరావు ఫిర్యాదును స్వీకరించలేదు. ఈ నెల 23న నాగేశ్వరరావు మరోమారు మాచర్ల రూరల్ పోలీసులను ఆశ్రయించారు. దీంతో రూరల్ ఎస్ఐ సంధ్యారాణి.. హరినాథరెడ్డిని అదుపులోకి తీసుకొని గురువారం మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపరిచగా న్యాయమూర్తి ప్రశాంత్ 14 రోజులపాటు రిమాండ్ విధించారు. త్వరలోనే కిశోర్‌ను కూడా మాచర్ల కోర్టులో హాజరుపరుచనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తల్లికేనా వందనం

(5వ పేజీ తరువాయి)

వారంతా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అమలుకు నోచుకోని మంత్రి లోకేశ్ హామీ..

తల్లి మృతి చెందితే తండ్రి బ్యాంకు ఖాతాల్లోకి పథకం డబ్బును జమ చేస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. అయితే ఈ హామీ అమలు కాకపోవడంపై లబ్ధిదారుల నుంచి విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఉదాహరణకు బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలో తల్లిని కోల్పోయిన విద్యార్థులు 20 మంది దాకా ఉన్నారని తల్లికి వందనం పథకం కోసం వారి తండ్రులు అర్జీలు దాఖలు చేసినట్లు సమాచారం. అంటే మూడు జిల్లాల పరిధిలోని 20 నియోజకవర్గాల్లో ఎంతమంది ఉంటారో తెలియాల్సి ఉంది. ఒక్కో గ్రామంలో ఇద్దరు ముగ్గురు ఇలాంటి వారు ఉన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో తండ్రి ఖాతాకు నగదు జమ చేశారని అయితే ఈ ప్రభుత్వంలో అది అమలు కాలేదని పలువురు వాపోతున్నారు.

వైసీపీ నిర్వాకంతో సింగపూర్‌తో దెబ్బతిన్న సంబంధాలు

● రాజధాని పర్యటనలో మంత్రి నారాయణ



గ్రూపు డీ ఇళ్లను పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

తుళ్లూరు, జూలై 25(ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిపై కొంత మంది పనిగట్టుకిని చేస్తున్న దుష్ప్రచారాలు నమ్మవద్దని పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు. ప్రజలకు, అమరావతి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మూడేళ్లల్లో కచ్చితంగా నూటికి నూరు శాతం రాజధాని పనులు పూర్తి చేసి తీరుతామన్నారు. అమరావతిలో జరుగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను మంత్రి సీఆర్డీఏ ఇంజనీర్లతో కలసి శుక్రవారం పరిశీలించారు. నేలపాడులోని నాన్ గెజిటెడ్, గెజిటెడ్, టైప్ 1, 2, గ్రూపు -డి ఉద్యోగుల క్వార్టర్లను ఆయన సందర్శించారు. గుత్తేదారు సంస్థల ప్రతినిధులను అడిగి పనులు జరుగుతున్న తీరును తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం అమరావతిపై కక్షతో తీసుకున్న నిర్ణయాలను సరిదిద్దేందుకు ఏడాది పట్టిందన్నారు. పాత టెండర్లు రద్దు చేయలేదని, కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేదన్నారు. న్యాయ పరమైన సమస్యలు రాకుండా కమిటీలు వేసి అన్ని పరిష్కరించాల్సి వచ్చిందని వివరించారు. మధ్యలో నిలిచిపోయిన నిర్మాణాల పటిష్టత విషయంలో ఐఐటీ చెన్నై, ఐఐటీ హైద్రాబాద్ నిపుణులతో కమిటీ వేసి, ఎట్టకేలకు అన్ని నివేదికల ఆధారంగా తిరిగి కొత్తగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించినట్లు చెప్పారు. మొత్తం 4 వేల ఉద్యోగుల ప్లాట్లతో ఒక టౌన్‌షిప్ తయారు కానుందన్నారు. అన్ని వసతులు కల్పిస్తున్నామన్నట్లు మంత్రి చెప్పారు. ఎస్ఆర్ఎం, వీఐటీ యూనివర్సిటీలు అమరావతిలో మెడికల్ కాలేజీలు నెలకొల్పుతాయని తెలిపారు. ఈ యూనివర్సిటీల నుంచి రెండు హాస్పిటల్స్ వచ్చే మార్చికి, రెండు సీబీఎస్ఈ స్కూల్స్ వచ్చే విద్యా సంవత్సరం అందుబాటులోకి వస్తాయని చెప్పారు. రైతుల ప్లాట్లలో అభివృద్ధి పనులు... మొదలు పెడుతున్నట్లు పురపాలక శాఖ మంత్రి వెల్లడించారు. ఇప్పటికే టెండర్లు కేటాయించినట్లు చెప్పారు.

గత ప్రభుత్వ వేధింపులు..

గత ప్రభుత్వానికి ఒక నగర నిర్మాణం ఎలా చేయాలో అవగాహన లేదని నారాయణ విమర్శించారు. 2014 -19 మధ్యలో సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నామని గుర్తుచేసిన ఆయన.. ఆ దేశ ప్రధాని ఇతర అధికారులతో చర్చించి కమిటీలు వేసి, అమరావతి అభివృద్ధి కోసం ముందుకెళ్లామని చెప్పారు. రాజధానిలో 1,450 ఎకరాలు భూమిని స్విస్ ఛాలెంజ్ విధానంలో 42 : 58 నిష్పత్తిలో కేటాయించామని, దీనివల్ల అమరావతికి కంపెనీలు, బ్యాంకులు వస్తే పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చేవని చెప్పుకొచ్చారు. అయితే గత వైసీపీ ప్రభుత్వం సింగపూర్ అధికారులపై కేసులు పెట్టిందని, అక్కడికి వెళ్లి మరీ వారిని వేధించారన్నారు. దీంతో సింగపూర్ ప్రభుత్వానికి ఏపీ సర్కార్‌కు మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయని మంత్రి వివరించారు. సింగపూర్ పర్యటనలో ఏపీ ప్రభుత్వంపై ఉన్న ముద్ర పోగొట్టుకునేలా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సమావేశాలు జరుగుతాయన్నారు.

జగన్ పాలనలో అభివృద్ధి శూన్యం

● ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ప్రారంభించిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

సత్తెనపల్లి జూలై 25(ఆంధ్రజ్యోతి): జగన్ పాలనలో అభివృద్ధి శూన్యమని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. నకిలీ మద్యంతో ప్రజల జీవితాలతో జగన్ ఆడుకున్నారని, రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో రూ.2వేల కోట్లతో రోడ్ల మరమ్మతులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కొండమోడు- పేరేచర్ల జాతీయ రహదారి పనులు ప్రారంభమయ్యాయని, రాష్ట్రంలో మిగిలిన రోడ్లను కూడా అభివృద్ధి చేస్తామని మంత్రి జనార్దన్‌రెడ్డి చెప్పారు. అగస్టు 15 నుంచి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని చెప్పారు. ఈ స్థానిక ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, టీడీపీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పెంపుడు తండ్రి హత్య కేసులో.. కొడుక్కి జీవిత ఖైదు

పిడుగురాళ్ల, జూలై 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గాంధీ నగర్‌కు చెందిన ముచ్చు యోహాన్ హత్య కేసులో ముద్దాయి అంబేడ్కర్‌కు యావజ్జీవ శిక్ష ఖరారు చేస్తూ గురజాల 10వ అదనపు కోర్టు ఇన్‌చార్జ్ న్యాయాధికారి ఆర్.శరత్‌బాబు శుక్రవారం తీర్పునిచ్చారని అదనపు జిల్లా కోర్టు ఏపీపీ కందిమళ్ల సూర్యరాజు తెలిపారు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ విశ్రాంత ఉద్యోగి ముచ్చు యోహాన్ గాంధీ నగర్ 2వ లైన్‌లో భార్య చిట్టెమ్మతో కలిసి నివాసం ఉంటున్నాడు.. వీరికి సంతానం లేకపోవడంతో చిట్టెమ్మ బావ రెండవ కుమారుడు అంబేడ్కర్‌ను చిన్నతనం నుంచి పెంచుకొని చిట్టెమ్మ సమీప బంధువైన సుమలతతో వివాహం జరిపించారు. అంబేడ్కర్‌కు ఇద్దరు సంతానం. వ్యసనాలకు బానిసైన అంబేడ్కర్ హైదరాబాద్ నగరంలో పలు దొంగతనాల కేసుల్లో జైలు జీవితం గడిపాడు. అతను తిరిగి వచ్చాక పిడుగురాళ్లలో ఉన్న రెండు అంతస్తుల భవనంలో కొంత భాగం అంబేడ్కర్ భార్య సుమలత పేరిట యోహాన్ రిజిస్ట్రేషన్ చేశారు. మిగిలినది కూడా తన భార్య పేరున రిజిస్ట్రేషన్ చేయాలని యోహాన్‌ను అంబేడ్కర్ ఒత్తిడి తీసుకొచ్చినా.. ఆస్తి రాసివ్వలేదు. దీంతో పగబట్టిన అంబేడ్కర్ 2024న ఫిబ్రవరి 24న యోహాన్ ఇంటి బయటకు వెళ్తుండగా కత్తితో పొడిచి హత్య చేశాడు. అడ్డుకోబోయిన భార్య చిట్టెమ్మకు కూడా గాయాలయ్యాయి. ఆమె ఇచ్చిన ఫిర్యాదుతో అప్పటి సీఐ ఆంజనేయులు కేసు నమోదు చేసి, విచారణ చేపట్టారు. న్యాయాధికారి ఆర్.శరత్‌బాబు అంబేడ్కర్‌కు జీవిత ఖైదు, రూ.500 జరిమానా, చిట్టెమ్మను గాయపరిచిన కేసులో పదేళ్ల శిక్షతో పాటు రూ.500 జరిమానా ఏకకాలంలో అనుభవించేలా తీర్పు వెల్లడించారు. కందిమళ్ల సూర్యరాజు ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

ఊరకుంటలో భారీ మొసలి



ఊరకుంటలో సంచరిస్తున్న భారీ మొసలి

దుర్గి, జూలై 25 (ఆంధ్రజ్యోతి): దుర్గి శివారులో ఉన్న ఊరకుంటలో శుక్రవారం భారీ మొసలి ప్రత్యక్షమైంది. దీన్ని చూసిన కొందరు యువకులు వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. గ్రామ సమీపంలోనే ఊరకుంట ఉండడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రజకులకు ఆరాధ్యదైవం మడేలయ్య స్వామి గుడి ఇక్కడే ఉంది. పశువులు, జనసంచారం ఇక్కడ ఎక్కువగా ఉంటుంది. గ్రామస్థులు మొసలి బారిన పడకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నేడు, రేపు టైప్ పరీక్షలు



సీవీ మోహన్‌రావు

రేపల్లె, జూలై25(ఆంధ్రజ్యోతి): మంగళగిరిలోని స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెనింగ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల్లోని 36 కేంద్రాల్లో టైప్ రైటింగ్ పరీక్షలు శని, ఆదివారాల్లో నిర్వహిస్తున్నామని ఏపీ టైపింగ్ షార్టు హ్యాండ్ ఇనిస్టిట్యూట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సీవీ మోహన్‌రావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇంగ్లీషు, తెలుగు, హిందీ భాషాల్లో లోయర్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలు, ఇంగ్లీషు జూనియర్ గ్రేడ్, ఇంగ్లీషు, తెలుగు హైస్పీడ్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో రేపల్లె, తెనాలి, గుంటూరు, నరసరావుపేట కేంద్రాల్లో పరీక్షలు జరుగుతున్నాయని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల మంది పరీక్షలకు హాజరవుతారని చెప్పారు. రేపల్లె కేంద్రంలో ఆదివారం జరిగే వివిధ గ్రేడుల్లో 54 మంది పరీక్షలకు హాజరవుతారని చెప్పారు.

29 నుంచి దక్షిణాది రాష్ట్రాల..
నవోదయ విద్యార్థులకు యోగా పోటీలు

● 77 విద్యాలయాలు, 336 మంది విద్యార్థులు

చిలకలూరిపేట, జూలై 25 (ఆంధ్రజ్యోతి): దక్షిణాది రాష్ట్రాల నవోదయ విద్యాలయ విద్యార్థుల యోగా పోటీలకు చిలకలూరిపేట మండలం మద్దిరాలలో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయం వేదిక కానుంది. ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు మూడు రోజులపాటు ఈ పోటీలు నిర్వహించనున్నారు. హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, పాండిచ్చేరిల్లోని 77 ఎన్‌వీల నుంచి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటారు. విద్యార్థులను కృష్ణ, ఖమ్మం, కడప, తుమకూరు, షిమోగా, బీదర్, పతనం తిట్ట, వాయినాడు అనే 8 క్లస్టర్లుగా విభజించి, పోటీలు నిర్వహిస్తారు. ప్రతి క్లస్టర్ నుంచి 42 మంది బాలబాలికల చొప్పున మొత్తం 336 మంది విద్యార్థులకు పలు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తారు. మద్దిరాల విద్యాలయంలోనే ఆగస్టులో నవోదయ విద్యాలయాల జాతీయ యోగా పోటీలను నిర్వహిస్తారు. ప్రస్తుత పోటీలలో ఎంపిక చేసే విద్యార్థులకు జాతీయ యోగా పోటీల్లో పాల్గొనేందుకు వీలుగా ప్రత్యేక శిక్షణను ఇవ్వడం జరుగుతుందని విద్యాలయం ప్రిన్సిపల్ నల్లూరి నరసింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మెడికిల్ ప్రాక్టీషనర్లు

(5వ పేజీ తరువాయి)



యడ్లపాడులోని మెడికల్ షాపు వద్ద బాలిక మృతదేహంతో నిరసన తెలుపుతున్న బంధువులు(ఫైల్)

ముదిరిపోయిన తర్వాత ఆర్ఎంపీలు చేతులు ఎత్తేస్తున్నారు. అప్పుడు వైద్యశాలలకు వెళ్తుండగా రోగులు మరణిస్తున్నారు. రోగం ఒకటైతే ఆర్ఎంపీలు వాడిన మందుల ప్రభావంతో సరికొత్త రోగం సోకిందని వైద్యులు గుర్తిస్తున్నారు. సీజన్‌ల వ్యాధులతో వచ్చే రోగులే లక్ష్యంగా ఆర్ఎంపీలు ఇష్టారీతిన వైద్యం అందిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. రోగ లక్షణం గుర్తించకుండా స్టెరాయిడ్స్ ఇస్తూ తాత్కాలిక ఉపశమనం కలిగిస్తున్నారని వైద్యులు చెప్తున్నారు. అది చివరకు ముదిరి రోగి ప్రాణాలపైకి వస్తోందంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వైద్యం అందిస్తున్న ఆర్ఎంపీలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. వారిని పర్యవేక్షించాల్సిన డీఎంహెచ్‌వో వంటి వారు సైతం చూసీచూడనట్లుగా ఉంటున్నారు. వైద్యశాఖాధికారుల సూచనలతో విజిలెన్స్ అధికారులు దాడులు చేయాల్సి ఉన్నా ఇంతవరకు ఎక్కడా ఆ దాఖలాలే లేవు.

● చేబ్రోలులో 26 ఏళ్ల మహిళ జ్వరంతో స్థానికంగా ఆర్ఎంపీని ఆశ్రయించి చికిత్స తీసుకున్నారు. ఆర్ఎంపీ వైద్యం వికటించి చివరకు రక్తపు వాంతులు కావడంతో జీజీహెచ్‌కు తరలించారు. గంటల వ్యవధిలోనే ఆమె మృతి చెందింది.

● దుగ్గిరాలకు చెందిన ఓ బాలిక ఇటీవల వాంతులు, విరేచనాలతో స్పృహ కోల్పోగా తెనాలిలోని జిల్లా ప్రభుత్వవైద్యశాలకు కుటుంబ సభ్యులు తీసుకువచ్చారు. ఆర్ఎంపీ మూడు రోజులుగా చికిత్స చేసినా తగ్గలేదని వైద్యులకు వివరించారు. దీంతో బాలికను గుంటూరు పెద్దాస్పత్రికి తరలించినా ప్రాణాలు దక్కలేదు.

ద్విచక్రవాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి

వినుకొండటౌన్, జూలై 25, (ఆంధ్రజ్యోతి): వర్షం కారణంగా ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడడంతో.. వాహనదారుడు మృతి చెందిన ఘటన పట్టణంలో మార్కాపురం రోడ్డులోని వజ్రం రెస్టారెంట్ వద్ద గురువారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. కురిచేడు మండలం వీరాయిపాలెం గ్రామానికి చెందిన రామినేడి చిన్న సుబ్బయ్య (49) వినుకొండ మండలం పెద్ద కంచర్ల గ్రామంలో బంధువుల కార్యక్రమానికి వెళ్లి వస్తుండగా.. ప్రమాదం చోటు చేసుకుంది. వినుకొండ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ అతను మృతి చెందాడు. పోస్టు మార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేసి, కేసు నమోదు చేసినట్లు ఎస్సై సమీర్ బాషా తెలిపారు.

చెల్లని చెక్కు కేసులో శిక్ష ఖరారు

నరసరావుపేట లీగల్, జూలై 25,(ఆంధ్రజ్యోతి): చెల్లని చెక్కు కేసులో నేరం రుజువు కావడంతో.. పట్టణానికి చెందిన నీలం పద్మావతికి దిగువ కోర్టు విధించిన ఏడాది జైలు శిక్ష, రూ.7లక్షలు ఫిర్యాదారుకు చెల్లించేలా దిగువ విధించిన తీర్పును యథాతదంగా అమలు చేసేలా.. స్థానిక 13వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. పట్టణానికి చెందిన ఏనుగుంటి వెంకటేశ్వర్లు వద్ద పద్మావతి 2014 సెప్టెంబర్ 14న రూ.4.50 లక్షలు అప్పుగా తీసుకుని, రూ.35 వేలు చెల్లింపుగా నగదు చెక్కు ఇచ్చింది. వెంకటేశ్వర్లు బ్యాంకుకు వెళ్లగా చెక్కు చెల్ల లేదు. దీంతో అతను కోర్టును ఆశ్రయించాడు. అనంతరం వెంకటేశ్వర్లు మరణించడంతో అతని వారసులు కేసును కొనసాగించారు. నేరం రుజువు అవడంతో దిగువ కోర్టు 2022 నవంబర్ 21న నిందితురాలికి జైలు శిక్ష, నష్టపరిహారం విధిస్తూ తీర్పునిచ్చింది. అయితే పద్మావతి ఈ తీర్పుపై జిల్లా కోర్టులో అప్పీలు చేసుకుంది.

తాడేపల్లి టౌన్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల ధాటికి ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉధృతి కొనసా గుతోంది. ఎగువన ఉన్న ప్రధాన వాగులు వజినేపల్లి నుంచి 1331, వెలగలేరు నుంచి 935, కీసర నుంచి 24523, పాలేరు నుంచి 1140 మొ త్తం వరద నీరు 27,929 క్యూసెక్కు లు ప్రకాశం బారేజీ రిజర్వాయర్ వద్ద కు వచ్చి చేరుతోంది.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.75 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్(కిలో)	121, 129, 140
చికెన్ విత్ స్కిన్(కిలో)	228.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	238.00

38,350 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జూలై 25 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు శుక్రవారం 34,695 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 38,350 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 4,416 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	9500	13000
నెంబరు. 5	10000	13400
273	----	----
341	10000	13600
4884	----	----
సూపర్ 10	----	----
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	14000
షార్క్-1	-----	----
బ్యాడిగి	10000	12600
దేవనూరు డీలక్స్	10000	12500

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
ఆర్మూరు	9600	11000
ఏసీ కామన్ వెరైటీ		
334	9500	12800
నెంబరు. 5	10000	13500
273	----	----
341	10000	13600
4884	10000	12700
ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	13800
బ్యాడిగి	10000	12400
దేవనూరు డీలక్స్	10000	12600
తాలుకాయలు	4500	7000

రవికిరణ్ కుటుంబాన్ని ..
అన్ని విధాలుగా ఆదుకుంటాం

● దాతల ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే ఆనందబాబు



రవికిరణ్ కుటుంబ సభ్యులకు నగదు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

తెనాలి రూరల్, జూలై25(ఆంధ్రజ్యోతి): వైసీపీ గుండాల చేతిలో హత్యకు గురైన, పేద కుటుంబానికి చెందిన నూతక్కి రవికిరణ్ కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆదుకుంటామని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని టీడీపీ నాయకుడు సుద్దపల్లి నాగరాజు కార్యాలయంలో దాతల సహకారంతో నూతక్కి రవికిరణ్ కుటుంబసభ్యులకు నక్కా ఆనంద్‌బాబు రూ.లక్ష ఆర్థిక సాయంగా అందించారు. ఈ సందర్భంగా ఆనంద్ బాబు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ అరాచకపాలనలో ఎక్కువగా బలైంది అట్టడుగున ఉన్న కుటుంబాల బిడ్డలేనన్నారు. బాపట్ల జిల్లా మూల్పూరు గ్రామానికి చెందిన నూతక్కి రవికిరణ్‌ని తెనాలికి చెందిన వైసీపీ గుండాలు 2022లో కిరాతకంగా హత్య చేసి మృతదేహాన్ని సైతం దొరకుండా మాయం చేశవారని ఆరోపించారు. బిడ్డను కోల్పోయి కుటుంబ సభ్యులు పుట్టెడు దుఃఖంలో ఉంటే కనీసం వైసీపీ ప్రభుత్వం కేసులో పురోగతి తెచ్చి మృతదేహాన్ని సైతం అందించకపోవడం దుర్మార్గమన్నారు. చేతికి వచ్చిన కొడుకు గుండాల చేతిలో మృతి చెంది కానరానిలోకాలకు వెళ్లడంతో ఆ కుటుంబాన్ని సోకసంద్రంలో మునిగిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం తరుపున ఆ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీఇచ్చారు. టీడీపీ నాయకుడు సుద్దపల్లి నాగరాజు, ఇతర మిత్రుల సాయంతో సమకూర్చిన రూ.లక్షను మృతుని కుటుంబ సభ్యులకు అందించి అండగా ఉంటామని ఆనంద్‌బాబు ధైర్యం చెప్పారు.

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె


ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ జె.వెంకటమురళి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, తదితర అధికారులు

బంగారు కుటుంబాల దత్తత త్వరగా పూర్తి చేయాలి

● కలెక్టర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన

బాపట్ల, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ జె.వెంకటమురళికి సూచించారు. పీ4 కార్యక్రమం అమలుపై కలెక్టర్ వెంకటమురళి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, స్థానిక అధికారులతో ముఖ్యమంత్రి వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. పీ4 కార్యక్రమంలో నేనున్నానంటూ కుప్పం నియోజకవర్గంలో 250 కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దటమే నిర్దేశిత లక్ష్యాలను పెట్టుకున్నట్లు తెలిపారు. ఆగస్టు 15వతేదిలోపు 15లక్షల మందిని దత్తతు తీసుకోవటానికి మార్గదర్శికులను, బంగారు కుటుంబాలను నిర్ధారించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, డ్వామా పీడీ విజయలక్ష్మి, హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరావు, సీపీవో షాలెంరాజు, ఆర్డీవో పి.గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

పరిశోధకులకు డాక్టరేట్‌లు ఇవ్వటం హర్షణీయం

● బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని

బాపట్ల, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : అనుబంధ డిగ్రీ కళాశాలగా ఉంటూ బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల 10 మంది పరిశోధకులకు డాక్టరేట్ డిగ్రీ అందించటం హర్షణీయమని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు, కార్యదర్శి మానం నాగేశ్వరరావు అన్నారు. కళాశాలలో శుక్రవారం ఒంగోలులోని రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలో పని చేస్తున్న అధ్యాపకుడు ఎన్‌వి. రఘుబాబుకు కామర్స్‌లో పీహెచ్‌డీ పట్టాను అందజేశారు. కళాశాల విశ్రాంత కామర్స్ రీడర్ డాక్టర్ పీసీ సాయిబాబు నేతృత్వంలో పరిశోధన చేసిన వివిధ కళాశాలకు చెందిన 10 మంది అధ్యాపకులకు ఇప్పటి వరకు 10 డాక్టరేట్ డిగ్రీలు అందజేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వి.రఘుబాబు, డాక్టర్ పీసీ సాయిబాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వీరరాఘవయ్య తదితరులు పాల్గొని రఘుబాబును అభినందించారు.


రఘుబాబుకు డాక్టరేట్ అందజేస్తున్న బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు

జమ్ములపాలెం హైస్కూల్ విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ

బాపట్ల, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చెరువుజమ్ములపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 59 మందికి శుక్రవారం సైకిళ్ళు పంపిణీ చేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి కమ్మవిద్యాసాగర్ దాతృత్వంతో ఆయన స్నేహితులు నల్లమోతు శ్రీధర్, కొమ్మినేని శ్రీనివాసరావులు సైకిళ్ళను అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యాభివృద్ధికి తమవంతుగా వీటిని అందజేస్తున్నట్లు దాతలు తెలిపారు. గ్రామసర్పంచ్ బోయన వెంకటేశ్వరమ్మ, మాజీ సర్పంచ్ బోయన వెంకయ్య, పెద్దలు యార్లగడ్డ అంకమ్మచౌదరి, పువ్వాడ బసంత్‌కుమార్, సుబ్బరామయ్య, శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు బివి.కృష్ణారావు, పీడీ బి.వీరచంద్ర, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ తరగతులు

బాపట్లరూరల్, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల ఫార్మసీ కళాశాలలో నెలరోజులుగా బెంగుళూరుకు చెందిన యూఎస్‌ఎస్‌ఏటీఏ ఆధ్వర్యంలో విద్యార్థులకు యునెక్స్ శిక్షణా తరగతులు శుక్రవారంతో ముగిశాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీఈజీకే మూర్తి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమం వలన విద్యార్థులకు ఆంగ్ల భాషపై పట్టు, జీవన నైపుణ్యాలు, నైతిక విలువలు, ఇంటర్వ్యూలు, పర్సనాలిటి డెవలప్‌మెంట్ వంటి వాటికి ఉపయోగపడుతాయని వివరించారు. ఈ సందర్భంగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు, సెక్రటరి మానం నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, నిర్వాహకులను అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని విజయాలను అందుకోవాలని ఆకాంక్షించారు.


శిక్షణ పూర్తి చేస్తుకున్న విద్యార్థులతో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీఈజీకే మూర్తి

విద్యార్థులకు చట్టాలు, మాదక ద్రవ్యాలపై అవగాహన

బాపట్ల రూరల్, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల మండలం వెదుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెదుళ్ళపల్లి పోలీసులు, ఈగల్‌టీమ్ ఆధ్వర్యంలో చట్టాలు, మాదకద్రవ్యాలపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెదుళ్ళపల్లి ఎస్ఐ భాగ్యరాజ్ మాట్లాడుతూ విద్యార్థులలో చట్టాలపై అవగాహన, బాధ్యత, స్వీయరక్షణ సామాజిక విలువలు, భవిష్యత్తుపై స్పష్టత కల్పించటంలో ముఖ్యపాత్ర పోషిస్తాయన్నారు. ఫోక్సోచట్టం, ఎన్‌డీపీఎస్ చట్టం గురించి విద్యార్థులకు వివరించారు. 18 సంవత్సరాలలోపు బాలికల వివాహాలు చట్టబద్ధంగా నిషేధించబడ్డాయని, ఇది బాలల ఆరోగ్యానికి, చదువుకు, భవిష్యత్తుకు తీవ్రమైన ముప్పుగా మారుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దుర్గాప్రసాద్, సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆక్రమిత స్థలాన్ని పరిశీలించిన కమిషనర్


ఆక్రమిత స్థలాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ జి.రఘునాథరెడ్డి

బాపట్ల, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని 24వ వార్డు రజకపేటలో దోబీఖానాకు కేటాయించిన స్థలాన్ని అక్రమించారంటూ ఫిర్యాదు రావటంతో మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి శుక్రవారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. స్థలంలో నాటిన రాళ్ళను వెంటనే తొలిగించాలని సిబ్బందిని ఆదేశించారు. స్థలం నాది అంటూ వచ్చిన విశ్రాంత ఉద్యోగి, వైసీపీ సానుభూతిపరుడు దేవరపల్లి రామకోటేశ్వరరావు కోర్టు ఆర్డర్స్ ఉన్నాయని అధికారులకు వివరించారు. కోర్టు ఆర్డర్స్ తీసుకురమ్మని కమిషనర్ చెప్పటంలో ఆయన వెళ్ళిపోయాడు. ప్రభుత్వ భూమిని కాపాడి రజకులకు అప్పగించాలని ఆప్రాంత ప్రజలు కమిషనర్‌ను కోరారు.

కళాశాలల నిర్వహణపై సమీక్ష

బాపట్ల, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని జూనియర్ కళాశాలలో శుక్రవారం కళాశాలల నిర్వహణ, రికార్డులు గురించి జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపాళ్ళతో సమీక్షించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జీకే జుబేర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు తగు సూచనలు చేశారు. కొత్తగా మారిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పాఠ్యపుస్తకాలు గురించి, ఇంటర్ బోర్డు వారి రీ-ఫామ్స్ గురించి తగు సూచనలు చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఇంటర్మీడియట్ విద్యాధికారి జుబేర్

అమ్మఒడి పేరుతో తల్లులను మోసం చేసిన జగన్

● రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

కర్లపాలెం, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : మాజీ సీఎం జగన్మోహనరెడ్డి అమ్మఒడి పేరుతో రాష్ట్ర తల్లులను మోసం చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ప్రతి కుటుంబంలో చదువుకునే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం ఇచ్చారని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. కర్లపాలెం మండలం కొత్తనందాయపాలెం గ్రామంలో శుక్రవారం టీడీపీ నిర్వహించిన సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అధ్యక్షత వహించగా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా కొత్తనందాయపాలెం గ్రామసర్పంచ్ ఆట్ల వెంకటేశ్వరమ్మ, అయ్యప్పరెడ్డి, ఆట్ల వెంకన్న, రావి రాంబాబురెడ్డి, శ్రీను, టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే నరేంద్రవర్మలను పూలజల్లులతో జాతీయ రహదారి నుంచి కొత్తనందాయపాలెం వరకు భారీ ఊరేగింపుతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి అంత పనికిమాలిన మాజీ ముఖ్యమంత్రి భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేడని అన్నారు. జగన్‌రెడ్డి వలంటీర్‌లను ఏర్పాటు చేసి పాలేర్లుగా తయారు చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డీఎస్సీ విడుదల చేసి 16,500 టీచర్ల భర్తీకి సిద్ధం చేసి వేల కుటుంబంల్లో ఆనందం చూస్తున్నారన్నారు. పేదల కొరకు 600 కోట్లు జగన్మోహనరెడ్డి కేటాయించలేక అన్న క్యాంటీన్‌లను ఎత్తివేశారని బాపట్ల శాసన సభ్యులు నరేంద్రవర్మ అన్నారు. స్టేడియం ఏర్పాటుకు, బాపట్ల బస్టాండ్ అభివృద్ధికి మంత్రి రాంప్రసాద్ ప్రకటించటం పట్ల నియోజకవర్గ ప్రజల తరుపున నరేంద్రవర్మ హర్షం వెలిబుచ్చారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

సభలో అర్హులైన 25 కుటుంబాలకు సీఎం సహాయనిధి 13లక్షల44వేల591 రూపాయల విలువగల చెక్కులను మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే నరేంద్రవర్మలు శుక్రవారం లబ్దిదారులకు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుటుంబంలో ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలనే ధ్యేయంతో పనిచేస్తున్నారని ఎమ్మెల్యే నరేంద్రవర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, మార్కెట్ యార్డు చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, మాడా శ్రీనివాసరావు, మార్కెట్ యార్డు చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, నాయకులు తాతా జయప్రకాష్ నారాయణ, ఏపూరి భూపతిరావు, గొలపల శ్రీనివాసరావు, ముక్కామల సాంబశివరావు, అఫ్జల్, రావి రాంబాబురెడ్డి, హీరో శ్రీనివాసరెడ్డి, నక్కల వెంకటస్వామి, పిట్ల వసంతరెడ్డి, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు మద్దిబోయిన బుల్లియ్య, మార్కెట్ యార్డు డైరెక్టర్ పఠాన్ కరీముల్లా, మాడా శ్రీనివాసరావు, మునిపల్లె చిన్న, అంగిరేకుల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

సామాజికంగా వెనుకబడిన వారిని ఆదరించాలి

● కలెక్టర్ జె.వెంకటమురళి


ఎస్టీలు, విభిన్నప్రతిభావంతుల నుండి వినతిపత్రాలను స్వీకరించి సమస్యలు అడిగి తెలసుకుంటున్న కలెక్టర్ జె.వెంకటమురళి

బాపట్ల, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : సామాజికంగా వెనుకబాటులో ఉన్న ఎస్టీలు, విభిన్న ప్రతిభావంతులను ఆదరించాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ఎస్టీలు, విభిన్నప్రతిభావంతులకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతిపత్రాల ద్వారా కలెక్టర్‌కు సమస్యలు వివరించారు. తన పరిధిలోని వాటికి ఆయన తక్షణమే పరిష్కారమార్గం చూపారు. పీ4 అమల్లో బంగారు కుటుంబాలను మార్గదర్శికులకు అనుసందానం చేయాలన్నారు. నీడ్‌బెస్డ్ ప్రాథమిక సర్వే పక్కాగా పూర్తి చేసి అర్హులైన వారి పేర్లు మాత్రమే ఉంచాలన్నారు. బంగారు కుటుంబాల ఆర్థికాభివృద్ధికి చేయూతనందించాలన్నారు. ప్రభుత్వ సేవలపై ప్రజాభిప్రాయ సేకరణలో స్పందన సంతృప్తి స్థాయిలో ఉండాలని కలెక్టర్ చెప్పారు. సూర్యఘర్ పథకాన్ని సమర్థంగా అమలు చేయాలని చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో మిగిలిన నగదును ప్రభుత్వానికి తక్షణమే తిరిగి చెల్లించాలని కలెక్టర్ ఆదేశించారు. అలా చెల్లించకుండా ఉన్న వారికి తక్షణమే ఛార్జీమెమోలు జారీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి జేసీ జి.గంగాధర్‌గౌడ్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

స్వాతంత్ర్య దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై ముందస్తు సమావేశం శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగింది. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పోలీసుకవాతు మైదానాన్ని ముస్తాబు చేయాలని, జిల్లా ప్రగతి చాటిచెప్పేలా ఉండాలన్నారు. అభివృద్ధిని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహణకు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. విశేష సేవలందించిన ఉద్యోగులను ప్రశంసపత్రాలతో సత్కరించటానికి, స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించటానికి అర్హులైన వారిని గుర్తించాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ జి.గంగాధర్‌గౌడ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత పిల్లలదే

వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత పిల్లలపై ఉందని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం అమలు తీరుపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులను చూడకుండా పిల్లలు వదిలేస్తే తక్షణమే ఆర్డీవోలకు ఫిర్యాదు చేయాలన్నారు. వృద్ధుల హక్కుల పరిరక్షణకు అధికారులు కృషి చేయాలన్నారు. వృద్ధులను చూడకుండా వదిలేస్తే నేరంగా పరిగణించాల్సి ఉంటుందన్నారు. దూరంగా ఉంచితే పోషణ ఖర్చు కింద నెలకు రూ.10 వేల చొప్పున ఇవ్వాలన్నారు. డబ్బులివ్వకుండా నిలిపివేస్తే మూడునెలలు జైలుశిక్ష ఉంటుందన్నారు. పిల్లలకి సంక్రమించే ఆస్తులన్ని తిరిగి తల్లిదండ్రులకే ఇచ్చే అధికారులు ఆర్డీవో, కలెక్టర్‌కు ఉంటుందన్నారు. ప్రతిపోలీసుస్టేషన్ పరిధిలో వృద్ధమిత్ర కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ జి.గంగాధర్‌గౌడ్, వృద్ధు సంక్షేమశాఖాధికారి సువార్త, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎ.నాగభీర భద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

● వర్షాకాలంలో తాగునీరు కలుషితం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జె.వెంకటమురళి ఆదేశించారు. ఖచ్చితంగా క్లోరినేషన్ నిరంతరం జరగాలన్నారు. ఎప్పటికప్పుడు తాగునీటి పరీక్షలు చేయాలన్నారు. తాగునీటి కలుషితంతో వ్యాధులు ప్రభలకుండా చూడాలన్నారు. ఫ్రైడే డ్రైడేగా పాటించాలని చెప్పారు. జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తులుగా ఉన్న 700మందికి నెలరోజులపాటు ఉచితంగా పౌష్టికాహార పదార్థాలు పంపిణీ చేస్తున్నామన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్‌గౌడ్, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

యానాదులకు ఆధార్, రేషన్, జాబ్‌కార్డులివ్వాలి

బాపట్ల, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని యానాదులకు ఆధార్, రేషన్, జాబ్‌కార్డులు లేకపోవటం వలన ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నారని యానాదుల యూత్ ఫెడరేషన్ నాయకులు శుక్రవారం కలెక్టర్ జె.వెంకటమురళికి వినతిపత్రం ద్వారా వివరించారు. అదేవిధంగా ఇళ్ళ స్థలాలు లేక ఇళ్ళుకట్టుకునేందుకు ఆర్థికస్తోమత లేక చేపలవేటే జీవనాధారంగా జీవిస్తున్న వారికి సాయం చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫెడరేషన్ నాయకులు పాల్గొన్నారు.

సిపాయి కుటుంబానికి ఆర్థికసాయం

నగరం, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : విధి నిర్వహణలో మృతిచెందిన సిపాయి కుటుంబానికి శుక్రవారం ఆర్థికసాయం అందించారు. నగరం మండలం చిరకాలవారిపాలెం సిపాయి ఉప్పాల రవి (25 మద్రాస్)ఈనెల 5వ తేదీన జమ్మూకాశ్మీర్ 54 రాష్ట్రీయ రైఫిల్స్ యూనిట్లో తనసేవలు అందిస్తూ అకాల మరణం చెందారు. ఆ కుటుంబానికి తనవంతు సహాయం చేయడానికి డెల్టా సోల్జర్స్ గ్రూప్, మాజీ సైనికుల స్వచ్ఛంద వాట్సాప్ గ్రూప్ కంట్రిబ్యూషన్ కలెక్ట్ చేసి లక్షా ఐదు వేల రూపాయలు మొత్తాన్ని ఉప్పాల రవి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుణశ్రీ, ఉమ్మడి గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్, రిటైర్డ్ హానీ కెప్టెన్ వై.సుబ్బారావు, నాయక్ సుబేదార్ వేణుగోపాల్, హవల్దార్‌లు షేక్ ఆయుబ్, నజీర్‌బాషా, నరేంద్ర, సైనికులు, మాజీ సైనికులు పాల్గొన్నారని డెల్టా సోల్జర్స్ గ్రూప్ అడ్మిన్ చింతల నాగరాజు తెలిపారు.


సిపాయి కుటుంబానికి ఆర్థికసాయం చేస్తున్న మాజీ సైనికులు

దుకాణాలలో శానిటరి అధికారుల తనిఖీలు

బాపట్ల, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించిన నేపథ్యంలో మున్సిపల్ శానిటరి ఇన్‌స్పెక్టర్‌లు సయ్యద్ నజీర్, సీహెచ్ కరుణ సిబ్బందితో కలిసి శుక్రవారం దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఆయా దుకాణాలలో సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. ప్లాస్టిక్ కవర్‌లను ఉపయోగిస్తున్న షాపుల యజమానులు ఇకపై ఈవిధంగా వినియోగిస్తే భారీగా జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

కంకటపాలెంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

బాపట్ల, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : తిరుమల-తిరుపతి దేవస్థానం, హిందుధర్మప్రచార పరిషత్ ఉమ్మడి గుంటూరుజిల్లా శాఖా ఆధ్వర్యంలో బాపట్ల మండలం కంకటపాలెం గ్రామంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీవ్రతాలు నిర్వహించారు. శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుహాసినీలు పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లా టీటీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఇ.అమ్మడు మాట్లాడుతూ వరలక్ష్మీ వ్రతం జరుపుకోవటం వల్ల ఆర్థికబాధలు తొలిగి సకల సంపదలు కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసుదేవానంద స్వామిజీ, ఒంటినేని శ్రీనివాసరావు, రాయపూడి అంకమ్మచౌదరి, అనూష, సుబ్రహ్మణ్యం, మోదడుగు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.


సుపరిపాలన తొలి అడుగులో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలు గుర్తించాలి

● ఎమ్మెల్యే ఆనందబాబు

కొల్లూరు, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : సంవత్సర కాలంలో ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలు గుర్తించాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. శుక్రవారం క్రాప గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. వర్షం... బురదలో సైతం పాదయాత్రగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు. వ్యక్తిగత, గ్రామ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్ పర్సన్ గొట్టిపాటి పూర్ణకుమారి, ఉపాధ్యక్షులు అమ్మిశెట్టి కిషోర్, పార్టీ నాయకులు మైనేని మురళీకృష్ణ, యలవర్తి కోటేశ్వరరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, జీఎల్‌జీ భగవాన్, కొత్తపల్లి మధు, సొసైటీ అధ్యక్షులు మేకా దివాకర్, కోగంటి హరిప్రసాద్, తిరుపతి వెంకయ్య, మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా తులసీదాసు జయంతి

భట్టిప్రోలు (కొల్లూరు), జూలై 25 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని ఐలవరం వేణుగోపాలస్వామి దేవస్థానంలో ఉన్న ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో తులసీదాసు జయంతి పురస్కరించుకుని ప్రత్యేక పూజాది కార్యక్రమాలతో పాటు హనుమాన్ చాలీసా కార్యక్రమం, భజన సంకీర్తన చేశారు. జిల్లా ధర్మప్రచారక్ జంజనం హేమశంకరరావు మాట్లాడుతూ, తులసీదాసు హనుమాన్ చాలీసాతో పాటు రామచరిత మానస్ రామాయణాన్ని హిందీలో రాసి రామభక్తిని ప్రచారం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బండారు శ్రీనివాసరావు, దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ, వి.శ్రీనివాసరావు, వామనపల్లి కోటేశ్వరరావు, శివశంకర సిద్ధాంతి, క్రాప రవికుమార్, ఆలయ ప్రధాన అర్చకులు రఘునాథ చక్రవర్తి పాల్గొనగా మంగళగిరికి చెందిన అందే రవీంద్ర సహాయ సహకారాలతో అన్న ప్రసాద వితరణ చేశారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

కొల్లూరు, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని దోనేపూడి పాల సొసైటీలో 88 మంది పాల ఉత్పత్తిదారులకు రూ.2,96,322ల బోనస్‌ను శుక్రవారం సంగం డెయిరీ డైరెక్టర్ జీఎల్‌జీ భగవాన్ అందజేశారు. డెయిరీ బాపట్ల జోనల్ మేనేజర్ పి.వీరేంద్రకుమార్, ఫీల్డ్ కో ఆర్డినేటర్ నవీన్ గౌడ్, బీఎంసీ ఇన్‌చార్జి హరికృష్ణ, సూపర్‌వైజర్లు కనకేశ్వరరావు, గోపిచంద్, సొసైటీ వేతన కార్యదర్శి సుబ్బారావు, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు

చెరుకుపల్లి, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా గుళ్ళపల్లిలోని శ్రీగంగాంబికా అమ్మవారికి నడింపల్లిలోని శ్రీరెడంకమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


సొసైటీ అధ్యక్షుడు హరిప్రసాద్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

ఆ ఐదేళ్లు అరాచక పాలన

● నమ్మిన ప్రజలే దుష్టశక్తికి బుద్ధి చెప్పారు
● ఎమ్మెల్యే ఆనందబాబు

కొల్లూరు, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో ఆ ఐదేళ్ల ప్రజలు అరాచక పాలన చవి చూశారని, ఒక్కఛాన్స్ అంటూ నమ్మించి ప్రజలను మోసం చేసిన దుష్టశక్తిని ఆ ప్రజలే ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. కొల్లూరు మండలం, క్రాప ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు జగన్ పాలనలో చేసిన పదిన్నర లక్షల కోట్ల అప్పులు ఉన్నాయన్నారు. వాటన్నింటిని అధిగమించి మళ్లీ రాష్ట్రాన్ని గాడిలో పెట్టడం పెద్ద సవాల్‌గా మారిందని, ముఖ్యమంత్రి చంద్రబాబుకు సవాళ్లు కొత్తకాదని, నాటి పరిస్థితులను ఈ సంవత్సర కాలంలో చక్కదిద్దుతూ కుంటుపడిన అభివృద్ధి పరుగులు పెట్టించేందుకు సిద్ధం అవ్వడంతో పాటు వెయ్యి కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి పూర్తి చేశారన్నారు. అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని కూడా ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో ఎన్నికల హామీలో ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ రూ.4 వేలుకు పెంపుచేసి అందించడంతో పాటు ఉచిత గ్యాస్, తల్లికి వందనం పథకాలు అమలు చేశారన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, మహిళల జీవనభృతి కల్పించే పథకాలను కూడా అమలు చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. చేసిన మంచి పని ప్రజలకు తెలియజేసేందుకు ఈ నెల 2వ తేదీ నుంచి సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. భవిష్యత్తులో పని చేసిన వారికి కూడా పదవులు కట్టబెడతామన్నారు.

క్రాప పీఏసీఎస్ చైర్మన్‌గా కోగంటి

క్రాప ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా కోగంటి హరిప్రసాద్ శుక్రవారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. మండల పరిధిలోని క్రాప సహకార సంఘ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే సమక్షంలో సొసైటీ కార్యదర్శి శ్రీనివాసరావు చైర్మన్‌గా కోగంటి హరిప్రసాద్, డైరెక్టర్లుగా తుమ్మల వెంకటబాపయ్య చౌదరి, డొక్కు నాగేశ్వరరావులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే, ఏఎంసీ చైర్‌పర్సన్ గొట్టిపాటి పూర్ణకుమారి, మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు అమ్మిశెట్టి కిషోర్‌లు నూతనంగా ఎన్నికైన చైర్మన్, డైరెక్టర్లను దుశ్శాలువా, పూల బొకేలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. సొసైటీ పరిధిలోని రైతుల సమస్యలు తీరుస్తూ వారికి అందుబాటులో ఉంటూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లంపాటి హరిబాబు, గుమ్మడి శివ, సనకా పాపారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్‌ఓసీ అందజేత

అమృతలూరు, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్‌ఓసీని శుక్రవారం అందజేశారు. అమృతలూరుకు చెందిన నలుకుర్తి సల్మాన్‌ఖాన్ అనారోగ్యంతో ప్రైవేటు వైద్యశాలలో చికిత్స నిమ్మితం చేరారు. పేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో ఆర్థిక సహాయ నిమిత్తం వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ అందజేశారు. దీంతో బాధితుడికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.3,50,000లను ఎల్‌ఓసీ ద్వారా మంజూరు చేశారు. ఈ ఎల్‌ఓసీని సల్మాన్‌ఖాన్‌కు ఎమ్మెల్యే ఆనందబాబు తన కార్యాలయంలో అందించారు.

ప్రజల సమస్యల పరిష్కారం కోసమే వేదిక

● టీడీపీ రాష్ట్ర నాయకుడు జీవీ నాగేశ్వరరావు

రేపల్లె, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రజాఫిర్యాదుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, నియోజకవర్గంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ రాష్ట్ర నాయకుడు జీవీ నాగేశ్వరరావు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ప్రజాఫిర్యాదుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారం కోసమే పనిచేస్తుందని, వారు ఇచ్చిన ఫిర్యాదులన్నీ పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. మొత్తం 200 ఫిర్యాదులు అందాయని వాటిల్లో 160 నివేశన స్థలాల కోసం దరఖాస్తులు వచ్చాయన్నారు. రైతులు భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు చేసుకున్నారన్నారు. అదేవిధంగా పెన్షన్‌లు, రహదారులు, రేషన్ కార్డులు, గృహాల కోసం దరఖాస్తులు చేసుకున్నారని వాటిని పరిశీలించి ఆయా కార్యాలయాలకు పంపి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మేకా రామకృష్ణ, టీడీపీనాయకులు బొర్రా సూర్యరాజు, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో అర్జీలను స్వీకరిస్తున్న టీడీపీ రాష్ట్రనాయకులు జీవీనాగేశ్వరరావు

అగ్నిప్రమాదంలో పూరి గుడిసె దగ్ధం

చెరుకుపల్లి, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : చెరుకుపల్లి మండలం కావూరులో కావూరు గ్రామం మురుగుకాలువ కట్టమీద నివసిస్తున్న యానాది కుటుంబాలకు చెందిన జయంపు శివయ్య పూరిగుడిసె విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలిపోయింది. వెంటనే అగ్నిమాపక సిబ్బంది వారు వచ్చి మంటలు అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.50 వేలు నష్టం జరిగిందని బాధితులు తెలిపారు.

ఆమడ దూరంలో.. ఆపదకు అడ్డుగోడ!



సముద్రానికి ఆనకట్టగా నిలిచిన మడ అడవి

- యథేచ్ఛగా నరికివేతతో అంతరిస్తున్న మడ అడవులు
- మడ వృక్షాల పెంపకానికి ప్రభుత్వం కృషి
- తీర ప్రాంతం, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో 50 వేల మొక్కలు నాటేందుకు సిద్ధం
- తుఫాన్‌లు, సముద్ర తీరం కోత నుంచి రక్షణ

బాపట్ల/రేపల్లె జూలై 25 (ఆంధ్రజ్యోతి): కాలుష్య కోరల్లో చిక్కుకున్న రాష్ట్రాన్ని కాపాడేందుకు అటవీశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. సముద్రతీర ప్రాంతంలో రక్షణ కవచాలుగా పర్యావరణ రక్షణకు దోహదపడే వివిధ రకాల మడ మొక్కలు పెంపకంపై దృష్టి సారించింది. తీర ప్రాంతంలోని బాపట్ల, గుంటూరు జిల్లాల్లో మడ అడవులను అభివృద్ధి చేసేందుకు నడుం బిగించింది. గతంలో నాటిన మొక్కలు ఏపుగా పెరిగి దేశంలోనే అత్యధిక స్థాయిలో మడ అడవుల పెంపకంలో తీర ప్రాంతం ముందంజలో ఉంది. రాష్ట్ర విభజన అనంతరం గుంటూరు జిల్లాలో రాజధాని ఏర్పాటు చేయడంతో పర్యావరణంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రాజధాని నిర్మాణాలు పూర్తిస్థాయిలో జరగాలన్నా.. తగినంత పర్యావరణం పెంపుదల ఉండాలి. 10 డిగ్రీల ఉష్ణోగ్రత తగ్గించే విధంగా మడ అడవులు పెరగడం రాజధాని నిర్మాణానికి కూడా దోహద పడుతుందని అప్పటి టీడీపీ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. 2019 నుంచి 2024 వరకు వైసీపీ ప్రభుత్వం మడ అడవులపై దృష్టిసారించిన దాఖలాలు లేవు. దీనికితోడు అటవీ భూముల్లో ఇష్టానుసారంగా ఆక్రమణలకు గురిచేసి, మడ చెట్లను నరికివేసి రొయ్యల చెరువులుగా మార్చేసుకున్నారు.

విచక్షణా రహితంగా నరికివేత..

తుపాను తీవ్రత తగ్గించేందుకు, తీర ప్రాంత గ్రామాల్లో భూగర్భ జలాలు క్షారమయం కాకుండా కాపాడేందుకు, వివిధ పక్షి జాతులు, క్రిమికీటకాదులు, చేపలవృద్ధిధికి దోహదపడుతున్న మడ చెట్లను తీర ప్రాంతాల్లో విచక్షణా రహితంగా నరికివేస్తున్నారు. తీర ప్రాంతాల్లో దట్టంగా పెరిగి మట్టి కోతను నివారిస్తూ.. సముద్రపు ఉప్పునీటి వల్ల తీరప్రాంత గ్రామాలలో భూగర్భజలాలు ఉప్పు నీరుగా మారకుండా ఈ మడ చెట్లు కాపాడుతుంటాయి. మడచెట్లు సముద్ర తీరాల్లోని ఉష్ణ మండలాల్లో అధికంగా వ్యాప్తి చెందుతాయి. ఇందుకు కారణం ఉప్పునీరు. ఇవి వాతావరణ సమతుల్యాన్ని కాపాడుతూ మనుషులకు, పక్షులకు, చేపలకు జీవనాధారాన్ని కల్పిస్తున్నాయి. తీర ప్రాంతాల్లో ఈ చెట్లు ఆవాస కేంద్రాలై గొప్ప వైవిధ్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. అనేక పక్షి, మత్స్య జాతులకు మడ అడువులు జన్మస్థావరాలు వీటివల్ల మత్స్యసంపద వృద్ధి చెంది తీరప్రాంత మత్స్యకారులకు జీవనాధారం అందిస్తుంది. ఇలాంటి అమూల్యమైన మడ అడువులను వంట చెరకు కోసం, చేపల, రొయ్యల చెరువుల సాగు కోసం, ఇళ్ల చుట్టూ దడి కట్టేందుకు విచక్షణ రహితంగా నరికివేస్తున్నారు. తమకు పరోక్షంగా జీవనోపాధి కల్పిస్తున్న విషయాన్ని మత్స్యకారులు సైతం గ్రహించలేకున్నారు. జిల్లాలో నిజాంపట్నం నుంచి చినగంజాం వరకు 67 స్క్వేర్ కిలోమీటర్ల విస్తీర్ణం మడ అడువులు వ్యాపించి ఉండేవి. గత రెండు దశాబ్దాలుగా నరికివేతకు గురవుతున్నాయి. నిజాం పట్నం అడువుల దీవి, రేపల్లె, కర్లపాలెం, బాపట్ల, మండలాలలో నరికివేతతోపాటు ఆక్రమణలకు గురవుతున్నాయి. ఎక్కువ భాగం చేపలు, రొయ్యలు చెరువులుగా రూపాంతరం చెందాయి.

50 వేల మొక్కలు సిద్ధం

జిల్లాలో మడ మొక్కలు 50 వేలు నాటేందుకు సిద్ధంగా ఉన్నాయి. గతంలో 100 హెక్టార్‌ల్లో మొక్కలు నాటడం జరిగింది. ప్రస్తుతం 200 హెక్టార్లలో నాటారు. ఇంకా మొక్కలు నాటేందుకు సిద్ధం చేస్తున్నాం. జిల్లాలో సముద్ర తీరప్రాంతం 74 కిలోమీటర్లు విస్తరించగా.. 9,194.28 హెక్టార్లలో మడ అడువులు ఉన్నాయి.

- ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బాలకృష్ణ

మడ అడువులు తీరప్రాంతానికి రక్షణ

మడ అడువులు తుఫాన్‌లు, సునామీలు, వరదల నుంచి తీరప్రాంతాలను రక్షిస్తాయి. అనేక జలచరాలు, పక్షులు, ఇతర వన్య ప్రాణాలకు నివాసంగా ఉంటాయి. ఇవి కార్బన్‌ను నిల్వ చేసి వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో సహాయపడుతాయి. మడ వృక్షాలు 20 నుంచి 30 అడుగుల ఎత్తు పెరిగి.. అనేక రకాల చేపలు, పక్షులు, వన్యప్రాణులకు ఆవాసంగా ఉంటాయి. సముద్రజీవులకు సంతానోత్పత్తి ప్రదేశాలను కూడా అందిస్తాయి. మత్స్య సంపద, పర్యాటకం, ఇతర వనరులు నుంచి ఆర్థికప్రయోజనాలను అందిస్తాయి. మడ చెట్ల వేర్లు తీరప్రాంతాలను బలోపేతం చేస్తాయి. కోతను తగ్గిస్తాయి. నీటిని శుద్ధి చేయడంలో సహాయపడుతాయి. గతంలో లైలా, ఓగ్ని, పైలిన్, లెనిన్, నీలం తుఫాన్‌ల నుంచి ఈ మడ అడవులు కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఎలాంటి నష్టం సంభవించకుండా అడ్డుగోడగా నిలిచాయి. 2012లో సంభవించిన నీలం తుఫాన్ రేపల్లె మండలం లంకెవానిదిబ్బ సమీపంలోని మడ అడవుల మధ్య చిక్కుకుని బలహీన పడి తీరం దాటిన సంగతి విదితమే.

ప్రజలకు అవగాహన కల్పించాలి

రాష్ట్రంలో 23 శాతం అటవీ ప్రాంతం ఉంటే అందులో ఒక శాతం మాత్రమే మడ అడువులు ఉన్నాయి. తూర్పు గోదావరి జిల్లా బంటుమిల్లి, కోరింగ ప్రాంతాల్లో కాకినాడ సముద్ర తీరంలో మొత్తం సుమారు 30 వేల హెక్టార్లలో మడ చెట్లు ఉన్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 16 వేల హెక్టార్లలో మాత్రమే మడచెట్లు కనిపిస్తున్నాయి. ఈ చెట్లు నరికివేతను అరికట్టాలంటే ప్రభుత్వం మడచెట్లు నరికితే అక్కడికక్కడే జరిమాన విధించాల్సిన అవసరం ఉంది. నిజాంపట్నం, రేపల్లె, బాపట్ల, చినగంజాం తదితర ప్రాంతాల్లో మడచెట్లు పెంచాల్సిన ఆవశ్యకత ఉంది. తరుచూ తుపాను తాకిడిలను ఎదుర్కొంటున్న పై ప్రాంతాల్లో మడచెట్లను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత అటవీశాఖాధికారులపై ఉంది. ప్రజలకు పర్యావరణం దాని పరిరక్షణలో సరైన అవగాహన కల్పించాలి. ప్రజల సహకారం లేనిదే ఈ కార్యక్రమం విజయవంతం కాదు.

మడ అడవులను హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రప్రసాద్, విజయవాడ మేరీ స్టెల్లా కళాశాల బోటనీ డిపార్టుమెంట్‌కు చెందిన డాక్టర్ ఆశా కుమారి, డాక్టర్ కరుణ మడ అడవులను పరిశీలన చేశారు. మడ వృక్షాల్లో 24 కుటుంబాలు, 75 జాతులు ఉన్నాయి. వీటిలో అధిక సంఖ్యలో వృక్షాలు రైజోఫోరేసి కుటుంబానికి చెందినవి. అవిసేనియా, అఫిసినాలిస్(నల్లమడ), అవిసేనియా మరీన (తెల్లమడ), అవిసేనియా అల్బా(కుదం మడ), రైజోఫోర కాంజుగేటా(పొన్న), రైజోఫోర మూకోనేట(ఉప్పుపొన్న), సొనేరేషియా ఎపెటాల(పెద్ద కళింగ) వంటి జాతులు ముఖ్యమైనవి. చిల్లంగి, నల్లతీగ, కొల్లకూర, దబ్బగడ్డి వంటి మొక్కలు పెరుగుతాయి.



2014లో కృష్ణా వైల్డ్‌లైఫ్‌లో భారీగా మొక్కలు పెరిగిన ప్రాంతం (ఎర్ర రంగులో ఉన్నది అభివృద్ధి చెందిన అడవి)



బాపట్లలోని సూర్యలంక సముద్రతీరంలో పొగురు వద్ద మడ అడువులు



తీరంలో పలచబడిన మడచెట్లు



మడ మొక్కలు నాటుతున్న కూలీలు

పోలీసుల అదుపులో..

సైబర్ క్రైమ్ కీలక నిందితుడు

● విదేశాలకు పారిపోతుండగా ముంబైలో అదుపులోకి..

గుంటూరు, జూలై 25 (ఆంధ్రజ్యోతి): ఇటీవల అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ సైబర్ క్రైమ్ కేసులో అత్యంత కీలకమైన నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన సూర్యప్రకాశ్ రెడ్డి విదేశాలకు పారిపోతుండగా ముంబైలో పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. గుంటూరుకు చెందిన సూర్యప్రకాష్‌రెడ్డి కొద్ది సంవత్సరాలుగా హైదరాబాదులో ఉంటున్నారు. దేశ విదేశాల్లోని సైబర్ కేటుగాళ్లతో సంబంధాలు మెరుగుపరచుకొని తద్వారా ఓ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఏజెంట్లను నియమించుకొని వారి ద్వారా పేద వర్గాలకు డబ్బు ఆశ చూపి వారి పేరుతో బ్యాంకు ఖాతాలు తెరిపిస్తున్నాడు. ఇందుకుగాను ఒక్కో ఖాతా దారుడికి.. రూ.రెండు మూడు వేలు ఇస్తున్నాడు. ఆ విధంగా ఖాతాలు తెరిపించిన తర్వాత వారి బ్యాంకు పాసుబుక్, ఆధార్, ఏటీఎం కార్డు వంటి వాటిని ఏజంట్‌లు నేరుగా సూర్యప్రకాష్‌రెడ్డికి అందిస్తారు. సూర్య ప్రకాష్ రెడ్డి దుబాయ్, చైనా, నేపాల్ తోపాటు మరికొన్ని దేశాల నుంచి సైబర్ నేరాలకు పాల్పడి బాధితుల నుంచి తాము సేకరించిన బ్యాంక్ ఖాతాలకు డబ్బు జమ చేయించుకుంటాడు. ఆ విధంగా ఆయా ఖాతాల్లో జమ అయిన డబ్బును విదేశాల్లో ఉన్న తమ బ్యాంకు ఖాతాలకు మళ్లించుకుని అక్కడ డ్రా చేసుకుంటారు. సూర్యప్రకాశ్‌రెడ్డి నగరానికి చెందిన అనిల్, విష్ణు సుధాకర్ తదితరులను ఏజెంట్లుగా ఏర్పాటు చేసుకొని వీరి ద్వారా గుంటూరుతో పాటు పరిసర ప్రాంతాల నుంచి సుమారు 500కు పైగా బ్యాంక్ ఖాతాలను తెరిపించాడు. దీనిలో భాగంగా కొరిటెపాడుకు చెందిన కన్సల్టెంట్ రమేష్‌ను ఏజెంట్లు సంప్రదించి.. తన ఖాతా ద్వారా తాము నగదు లావాదేవీలు చేసుకుంటామని.. తద్వారా అతనికి సిబిల్ స్కోర్ పెరుగుతుందని, దీంతో పెద్ద మొత్తంలో బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోవచ్చంటూ ఆశ కల్పించారు. నిజమేనని నమ్మిన రమేష్ తన బ్యాంకు ఖాతా వివరాలను వారికి ఇచ్చాడు. రమేష్‌ను తమ వెంటబెట్టుకొని బెంగళూరు తీసుకెళ్లారు. అక్కడ రమేష్‌ను వారి వద్ద ఉంచుకొని ఒకే రోజు సుమారు 500కు పైగా నగదు లావాదేవీలు ఆయన ఖాతా నుంచి జరిపారు. దీంతో తన ఖాతాను సైబర్ నేరానికి వినియోగించుకున్నట్లు రమేష్‌కు అర్థమైంది. అక్కడ నుంచి బయటపడేందుకు ప్రయత్నించగా వారు ఆయనను రెండు రోజులు పాటు అక్కడే నిర్బంధించి ఆయన ఖాతా ద్వారా కోట్ల రూపాయల లావాదేవీలు నిర్వహించిన అనంతరం ఆయనను వదిలివేశారు. సైబర్ క్రైమ్‌కు సంబంధించి పెద్ద మొత్తంలో నగదు లావాదేవీలు తన ఖాతా ద్వారా జరగడంతో తాను కేసులో ఇరుక్కుంటానని భయపడిన రమేష్ నేరుగా అరండల్‌పేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఆయన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేయడంతో సూర్య ప్రకాష్‌రెడ్డికి ఏజెంట్లుగా వ్యవహరించిన సుధాకర్, అనిల్, విష్ణువర్ధన్ తదితరుల బండారం బట్టబయలైంది. వీరితోపాటు నిజామాబాద్‌కు చెందిన రంజిత్, నేపాల్‌కు చెందిన విశాల్ తదితరులను కూడా సూర్యప్రకాశ్‌రెడ్డి నెట్‌వర్క్.. ఇదే విధంగా ఖాతాలు తెరిపించి మోసాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. దీంతో పోలీసులు ఏజెంట్లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు. అయితే హైదరాబాదుకు చెందిన సూర్య ప్రకాష్ రెడ్డి ఈ మొత్తం సైబర్ నేరానికి కీలకమైన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ఇప్పటికే లుక్ అవుట్ నోటీసుతోపాటు రెడ్ కార్నర్ నోటీసులు కూడా జారీ చేశారు. అయితే ఈ నెట్‌వర్క్ చెందిన ఆయా ఏజెంట్లను ఇప్పటికే గుంటూరు అరండల్‌పేట పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలుసుకున్న సైబర్ క్రైమ్ సూత్రధారి సూర్య ప్రకాశ్‌రెడ్డి విదేశాలకు పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా ముంబైలో ఆయనను పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. ఆయనను గుంటూరు తీసుకువచ్చి పూర్తిస్థాయిలో విచారించనున్నారు. సూర్య ప్రకాష్‌రెడ్డిని పూర్తిగా విచారిస్తే రూ.వందల కోట్ల సైబర్ క్రైమ్ లావాదేవీలు వెలుగు చూసే అవకాశం ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు.

గుంటూరు కోర్టు ఉత్తర్వుల ప్రతిని.. మా ముందు ఉంచండి

● పిటిషనర్‌కు హైకోర్టు ఆదేశం ● విచారణ రెండు వారాలకు వాయిదా

అమరావతి, జూలై 25(ఆంధ్రజ్యోతి): వారాహి యాత్రలో భాగంగా వాలంటీర్లపై వ్యాఖ్యల విషయంలో జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై ప్రాసిక్యూషన్ ఉప సంహరణకు అనుమతిస్తూ గుంటూరు కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రతిని(సర్టిఫైడ్ కాపీ)ని తమ ముందు ఉంచాలని పిటిషనర్‌ను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై.లక్ష్మణరావు శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు. వారాహి యాత్రలో భాగంగా పవన్ కల్యాణ్ మాట్లాడూ... వాలంటీర్లు సేకరించిన సమాచారం అసాంఘిక శక్తుల చేతుల్లోకి వెళ్తోందని, మహిళలు అపహరణకు గురవుతున్నారన్నారు. ఈ వ్యాఖ్యలపై వైసీపీ ప్రభుత్వం గతేడాది ఫిబ్రవరిలో ఐపీసీ సెక్షన్ 499, 500 కింద గుంటూరు కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ద్వారా పవన్ కల్యాణ్ పై క్రిమినల్ కేసు దాఖలు చేసింది. కేసు వేసేందుకు అఫిడవిట్‌లు ఇచ్చిన ఐదుగురు వలంటీర్లు.. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు వల్ల తమ ప్రతిష్ఠకు భంగం కలగలేదని, వైసీపీ నేతలు తమ నుంచి సంతకాలు తీసుకొని పిటిషన్లు వేశారని అఫిడవిట్లు వేశారు. న్యాయాధికారి ముందు వాంగ్మూలం కూడా ఇచ్చారు. దీంతో పవన్ కల్యాణ్ పై ప్రాసిక్యూషన్ ఉప సంహరణకు అనుమతించాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ గుంటూరు కోర్టులో పిటిషన్ వేశారు. దీని పై విచారణ జరిపిన గుంటూరు నాలుగవ అదనపు జిల్లా జడ్జి పవన్ కల్యాణ్ పై ప్రాసిక్యూషన్ ఉపసంహరణకు అనుమతిస్తూ గతేఏడాది నవంబర్‌లో ఉత్తర్వులు ఇచ్చారు. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ సరళ, మరో ముగ్గురు హైకోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు.

11వ విడత కౌలు..కొందరికే..!

- 23,384 మంది రైతులకు 18,638 మందికి లబ్ధి
- రూ. 210.44 కోట్లకు.. రూ.163.67 కోట్లు విడుదల
- ప్లాట్లు అమ్ముకోవడంతో అనర్హులైనవారు 6,114 మంది
- వివరణిచ్చిన మంత్రి నారాయణ

గుంటూరు, జూలై 25(ఆంధ్రజ్యోతి): రాజధాని రైతులకు ఎట్టకేలకు ప్రభుత్వం 11వ విడత కౌలు అందించింది. అయితే ఆ ఆనందం రైతుల్లో ఎంతమాత్రం కనిపించలేదు. ఎప్పుడో మే నెలాఖరుకల్లా రావాల్సిన కౌలు రెండు నెలలు ఆలస్యంగా రావడం ఒక కారణం కాగా, ఆ వచ్చిన మొత్తం కూడా అరకొరగా ఉండడంతో రైతులు ఆవేదనకు గురవుతున్నారు.

18,638 మందికే కౌలు

రాజధాని కోసం భూమలిచ్చిన 29,498 మంది రైతుల్లో 23,384 మంది మాత్రమే కౌలు పొందేందుకు అర్హులుగా ఉన్నారు. అయితే వారికి కూడా ప్రభుత్వం పూర్తిస్థాయిలో కౌలు చెల్లించలేదు. 18,638 మందికి మాత్రమే కౌలు చెల్లించింది. కిందటేడాది రైతులకు రూ.210.44 కోట్లు కౌలు చెల్లించగా, ఈ ఏడాది కూడా రైతులకు అదేమొత్తంలో కౌలు రావాల్సి ఉంది. అయితే ప్రభుత్వం మాత్రం రూ.163.67 కోట్ల కౌలు మాత్రమే చెల్లించింది. దీంతో కొంత మంది రైతులకు రావాల్సిన కౌలులో కొంతభాగం మాత్రమే అందింది. మరికొన్ని చోట్ల ఒకే కుటుంబంలో నలుగురు లబ్ధిదారులుంటే ఒకరిద్దరికే కౌలు దక్కింది. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మంత్రి నారాయణ వివరణ

కాగా రాజధాని రైతుల కౌలు విడుదలపై మంత్రి నారాయణ గురువారం స్పందించారు. మొత్తం 18,638 మంది రైతులకు రూ.163,67,29,471లు విడుదల చేశామని చెప్పారు. 594 మంది రైతులకు బ్యాంకు కోడ్ తప్పుగా ఇవ్వడంతో నగదు జమ కాలేదని, మరో 88 మంది రైతులకు సీఎఫ్‌ఎంఎస్‌లో వివరాలు తప్పుగా నమోదు కావడంతో జమ కాలేదని చెప్పారు. పెండింగ్ ఉన్న రైతుల ఇబ్బందులు పరిష్కరించేందుకు సీఆర్డీఏ ప్రత్యేకంగా సెల్ ఏర్పాటు చేసిందని ఆయన వివరించారు. అయితే రైతులు మాత్రం మంత్రి నారాయణ ఇచ్చిన వివరణపై సంతృప్తి చెందడం లేదు. గత పదేళ్లుగా ఇస్తున్న రైతుల బ్యాంకు ఖాతాల కోడ్ తప్పుగా నమోదవడమేంటి, సీఎఫ్‌ఎంఎస్‌లో వివరాలు ఇప్పుడు మారడమేంటని ప్రశ్నిస్తున్నారు.

దారుణంగా దెబ్బతిన్న చిన్న రైతులు

రాజధాని అమరావతికోసం మొత్తం 29,498 మంది రైతులు 34,879 ఎకరాలు భూ సమీకరణ కింద భూములు ఇచ్చారు. వీరికి అప్పటి ప్రభుత్వం తొలిఏడాది కౌలు రూ.149.38 కోట్ల కౌలు చెల్లించింది. రైతులతో సీఆర్డీఏ చేసుకున్న ఒప్పందం ప్రకారం కౌలు ఏటా 10 శాతం పెంచాల్సి ఉంది. ఆ క్రమంలో కౌలు మొత్తం పెరుగుతూ వచ్చింది. అయితే ఈ పదేళ్లలో రైతుల సంఖ్య బాగా తగ్గుతూ వచ్చింది. పదో ఏడాది కౌలు చెల్లించేనాటికి రైతుల సంఖ్య 29,498 నుంచి 23,384కి పడిపోయింది. ఈ అనర్హత భారిన పడిన రైతులందరూ చిన్న సన్నకారు రైతులే కావడం విశేషం. పోయిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం కారణంగా తలెత్తిన ఆర్థిక ఇబ్బందులను వారు తట్టుకోలేకపోయారు. వారికిచ్చిన రిటర్నబుల్ ప్లాట్లను అమ్ముకున్నారు. దీంతో ఒప్పందం ప్రకారం వారంతా అనర్హతబారిన పడ్డారు. మొత్తం 6,114 మంది రైతులు కౌలుకు అనర్హులుకాగా వారు ఇచ్చిన భూమి 2,698 ఎకరాలు మాత్రమే. అంటే వారంతా అరెకరం లోపు నిరుపేద రైతులేనన్నమాట.

సాంకేతిక విప్లవానికి అనుగుణంగా..

పాఠ్య ప్రణాళిక రూపకల్పన

● రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య మధు మూర్తి



మాట్లాడుతున్న ఆచార్య మధు మూర్తి

పెదకాకాని, జూలై 25 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక విప్లవం నిత్య నూతనంగా కొత్త పుంతలు తొక్కుతున్న ప్రస్తుత తరుణంలో విద్యార్థుల భవితకు భరోసానిచ్చేలా పాఠ్య ప్రణాళిక రూపకల్పన జరగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్, ఆచార్య మధు మూర్తి పేర్కొన్నారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి కొత్త పాఠ్య ప్రణాళిక కోసం.. పాఠ్య ప్రణాళిక సవరణ ప్రక్రియకు సంబంధించి ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా జరగనున్న మూడు రోజుల వర్క్ షాప్ శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆచార్య మధు మూర్తి ప్రారంభోపన్యాసం చేస్తూ.. నూతనంగా అమల్లోకి రానున్న పాఠ్య ప్రణాళిక చట్రంలో "11 కోర్ పేపర్లతో మేజర్, 4 ఎలక్టివ్ పేపర్లు, 6 మైనర్ ఉంటాయని పేర్కొన్నారు. మొత్తం 12 సబ్జెక్టులకు సంప్రదాయ డిగ్రీ ప్రోగ్రాంల మోడల్ సిలబస్ తయారీ కమిటీలు ఏర్పాటు చేసి, పాఠ్య ప్రణాళిక సవరణ ప్రక్రియను వర్క్ షాప్ ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు సంపద సృష్టికర్తలుగా ఎదగాలంటే సాంకేతిక శోభతో కూడిన విద్యా విధానం అవసరమని, నూతన విద్యా విధానం (ఎన్‌ఈపీ -2020)కూడా అదే సూచిస్తోందని ఆయన స్పష్టం చేశారు. మేజర్ కోర్ కోర్సులు ఎలక్టివ్‌లతో సరిపోలాలని, ఆన్‌లైన్ విధానం ద్వారా మరిన్ని క్రెడిట్‌లను సంపాదించడానికి విద్యార్థులకు చాయిస్ ఇవ్వవచ్చని ఆయన అన్నారు. సిలబస్‌ని రూపొందించేటప్పుడు కమిటీలో ఉన్న సబ్జెక్ట్ నిపుణులు బ్లూమ్స్ టాక్సోనమీ, రూబ్రిక్స్ లాంటి అధునాతనమైన పద్ధతులను ఉపయోగించి సమగ్రమైన పాఠ్యాంశాలను తయారు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి కార్యదర్శి టీవీ శ్రీకృష్ణమూర్తి, కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.రోశయ్య, జి.శ్రీరంగం మాథ్యూ పాల్గొన్నారు.

ఈఏపీ సెట్ అడ్మిషన్ల ప్రారంభం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ , మెకానికల్ బ్లాక్ నందు ఈఏపీ సెట్-2025 శుక్రవారం రెండో అడ్మిషన్స్ ప్రక్రియను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధర్, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం సందర్శించి అన్ని ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను, తల్లిదండ్రులతో ముఖా ముఖీ మాట్లాడారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు కల్పించిన సదుపాయాలను, ఏర్పాట్లను తెలుసుకుని సంతృప్తిని వ్యక్తపరిచారు. సాయంత్రం వరకు 70 శాతం విద్యార్థులు రిపోర్ట్ చేశారు. శనివారం ఆఖరు రోజు కావడంతో.. మిగిలిన విద్యార్థులు కూడా హాజరవుతారని ఆశాభావం వ్యక్తపరిచారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.గోపికృష్ణ, డాక్టర్ డి.చంద్రమౌళి, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ ఆఫీసర్ డాక్టర్ ఎంఈ .తౌసిఫ్ అహ్మద్ అన్ని విభాగాల సమన్వయకర్తలు, ఆఫీసు సిబ్బంది, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

సజావుగా యోగా పరీక్షలు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో ఎమ్మెస్సీ యోగా ద్వితీయ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ పరీక్షలు యూనివర్సిటీలో సజావుగా సాగుతున్నాయని యూనివర్సిటీ పీజీ ఎగ్జామ్స్ కో-ఆర్డినేటర్ ఆచార్య మన్నవ సుబ్బారావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పరీక్ష కేంద్రాన్ని సందర్శించి, విద్యార్థుల హాల్ టికెట్లు పరిశీలించి, పరీక్షలు జరుగుతున్న తీరుతెన్నులను పర్యవేక్షించారు. ఏఎన్‌యూ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంఎస్సీ యోగా కోర్సులో జరిగిన నాలుగవ సెమిస్టర్ పరీక్షలకు 22 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆయన తెలిపారు.

దస్తావేజుకు రూ. 35 వేలు

● 20 డాక్యుమెంట్లకు రూ.7 లక్షల ముడుపులు ● మహేష్ రెడ్డి రిమాండ్ రిపోర్ట్‌లో సంచలన విషయాలు ● ఇద్దరు సబ్-రిజిస్ట్రార్‌లకు ఎవరిది వారికే
● రూ. 40 కోట్ల భూమి రిజిస్ట్రేషన్‌లో బిగుస్తున్న ఉచ్చు
● పోలీసుల నుంచి వివరాలు సేకరించిన ఏసీబీ

గుంటూరు సిటీ, జూలై 25(ఆంధ్రజ్యోతి): రూ.40 కోట్ల భూమి అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న చింతా రెడ్డి మహేష్‌రెడ్డి రిమాండ్ రిపోర్ట్‌లో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. గుంటూరులోని ఎస్ వీఎన్ కాలనీలో ఉంటూ మరణించిన కొత్తపల్లి పద్మజ భూమిని కాజేసేందుకు ఏ విధంగా ప్రణాళిక రూపొందించింది అందులో వివరించారు. నరసరావుపేటకు చెందిన డాక్యుమెంట్ రైటర్ శివ ద్వారా రిజిస్ట్రేషన్ శాఖ అధికారులతో రాయబేరాలు నడిపినట్లు మహేష్‌రెడ్డి వెల్లడించారు. గుంటూరులోని ఆస్తి పత్రాలు అన్నీ నరసరావుపేటలోని డాక్యుమెంట్ రైటర్ శివ ద్వారానే ఆన్‌లైన్ నుంచి సేకరించి జీపీఏ చేయించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. దస్తావేజుకు ఫీజు టూ ఫీజు రూపేణా రూ. 20 వేలు వరకు జాయింట్ రిజిస్ట్రార్ పఠాన్ కరీముల్లా ఖాన్‌కు చెల్లించాల్సి ఉందని తెలిపారు. అయితే ఈ దస్తావేజు నకిలీది కాబట్టి ఒక్కోదానికి మరో రూ. 20 వేలు అదనంగా ఇవ్వాలని జాయింట్ రిజిస్ట్రార్ డిమాండ్ చేసినట్లు ఒప్పుకున్నారు. ఆయనను రూ.35 వేలకు ఒప్పించినట్లు మహేష్ రెడ్డి వెల్లడించారు. మొత్తం 18 జీపీఏ దస్తావేజులు రిజిస్ట్రేషన్ చేసేందుకు రంగం సిద్ధమైనట్లు చెప్పారు. ఆస్తి గుంటూరులోని కొరిటెపాడు సబ్ రిజిస్ట్రార్ పరిధిలోనిది కాబట్టి అక్కడి సబ్ రిజిస్ట్రార్‌ను కూడా ఒప్పించే బాధ్యత నరసరావుపేట జాయింట్ రిజిస్ట్రార్ కరీముల్లా ఖాన్‌కు అప్పగించినట్లు పేర్కొన్నారు. మొత్తం 18 జీపీఏలు, రెండు రిజిస్ట్రేషన్‌ల కోసం సుమారు రూ. 7 లక్షలు ముట్టజెప్పినట్లు సమాచారం.

అప్పటి జిల్లా రిజిస్ట్రార్ పై అనుమానాలు

ఈ మొత్తం వ్యవహారంలో అప్పటి జిల్లా రిజిస్ట్రార్‌పై కూడా బాధితులు పలు ఆరోపణలు చేస్తున్నారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఇటువంటి అడ్డగోలు వ్యవహారం జరగదని అంటున్నారు. ప్రస్తుతం మాచర్ల లో ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్ గా పనిచేస్తున్న అప్పటి నరసరావుపేట సీనియర్ అసిస్టెంట్‌కు కూడా ఈ కేసు లో భాగస్వామ్యం ఉన్నట్లు తెలుస్తోంది. అతని ఆధ్వర్యంలో నే 18 జీపీఏ లు రిజిస్ట్రేషన్ చేసి పెండింగ్‌లో పెట్టారని, వాటిని తరవాత రోజు విధులకు వచ్చిన కరీముల్లా ఖాన్ రెగ్యులర్ చేసినట్లు తెలుస్తోంది.

రంగంలోకి దిగిన ఏసీబీ

ఈ కేసు వివరాలను నల్లపాడు పోలీసుల నుంచి ఏసీబీ అధికారులు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఏసీబీ అధికారులు కూడా కేసు నమోదు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

నరసరావుపేట సిబ్బంది పాత్రపై విచారణ

కొత్తపల్లి పద్మజకు చెందిన 1.80 ఎకరాల భూమిని నకిలీ రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారం లో నరసరావుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సిబ్బందిపై శాఖా పరమైన విచారణ కు ప్రారంభించినట్లు జిల్లా రిజిస్ట్రార్ రామ్ కుమార్ వెల్లడించారు. విచారణ అనంతరం అప్పటి జాయింట్ రిజిస్ట్రార్, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ పై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న జిల్లా సైన్స్ అధికారి మహ్మద్ సాధిక్

పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన

వేటపాలెం(చీరాల), జూలై 25 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా సైన్స్ అధికారి మహ్మద్ సాధిక్ అన్నారు. శుక్రవారం వేటపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థులకు శాస్త్రీయ పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై పలు సూచనలు చేశారు. అయితే అవగాహన పొందిన అంశాల కొనసాగింపులో ఉపాధ్యాయులు ప్రత్యేక భూమిక పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని సరోజిని, సోమశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ముగ్గు వేసిన ప్రాంతాన్ని, పరిశీలిస్తున్న వేలమూరిపాడు గ్రామస్థులు

వేలమూరిపాడులో క్షుద్ర పూజల కలకలం

- **అమావాస్య రోజు అర్ధరాత్రి సమయంలో ముగ్గుతో మహిళ బొమ్మ వేసి పూజలు**

అద్దంకి,జూలై25(ఆంధ్రజ్యోతి):అమావాస్య రోజు అర్ధరాత్రి సమయంలో మహిళ బొమ్మను ముగ్గుతో గీసి పూజలు చేయటం మండలంలోని వేలమూరిపాడులో కలకలం రేపింది. వివరాలలోకి వెళితే.. మండలంలోని వేలమూరిపాడు ఎస్సీ కాలనీ నుంచి గుండ్లకమ్మ నది సమీపంలోని శ్మశానానికి వెళ్లే దారిలో దింపుడు కల్లం వద్ద గురువారం అర్ధరాత్రి కారులో వచ్చిన వ్యక్తులు పూజలు నిర్వహించారు. అనంతరం కొద్దిసేపటికి ఎస్సీ కాలనీలో నుంచి అద్దంకి వైపు వచ్చారు. అయితే స్థానికులు పెద్ద గా పట్టించుకోలేదు. శుక్రవారం ఉదయం ఎస్సీ కాలనీ వాసులు అటు వైపు వెళ్లగా దారి మధ్యలో ముగ్గుతో మహిళ బొమ్మ వేసి ఉంది. అక్కడే పూజలు చేసిన ఆనవాళ్లతో పాటు సమీపంలో మహిళ ధరించిన తడిచిన చీర, ఇతర దుస్తులు కూడా ఉన్నాయి. సుమారు 101 నిమ్మకాయలు కోసి పడవేశారు. పసుపు, కుంకుమలతో పూజలు చేసిన ఆనవాళ్లు ఉన్నాయి. విషయం తెలుసుకున్న గ్రామస్థులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. క్షుద్ర పూజలు చేసిన విషయం తెలుసుకొని గ్రామస్థులు ఆందోళనకు గురవుతున్నారు.

పేద ముస్లింలకు న్యాయపరమైన సహాయ, సహకారాలు



మాట్లాడుతున్న ఎండబ్ల్యూఏపీ రాష్ట్ర లీగల్ సెల్ ఇన్‌చార్జి అబ్దుల్‌జబ్బార్

అద్దంకిటౌన్, జూలై 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయిలో అనేక మంది పేద ముస్లింలు సివిల్, క్రిమినల్ కేసులకు సంబంధించి సమస్యలు వచ్చినప్పుడు అవగాహన లేక ఇబ్బందులు పడుతూ , మానసికంగా, ఆర్థికంగా నష్టపోతున్నారని, వారందరికీ న్యాయపరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఎండబ్ల్యూఏపీ రాష్ట్ర లీగల్ సెల్ ఇన్‌చార్జి షేక్ అబ్దుల్ జబ్బార్ అన్నారు. శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాల సమీపంలోని ముస్లిం సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో సేవలు అందించేందుకు ప్రతి జిల్లాకు ఎండబ్ల్యూఏపీ ఇన్‌చార్జిలను త్వరలో నియమిస్తామన్నారు. ముందుగా ఉమ్మడి ప్రకాశం జిల్లా ఒంగోలు, బాపట్లలో నియామకం అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో ఏర్పాటు చేసి పేద ముస్లింలకు సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు.

కారును ఢీ కొన్న లారీ



లారీ ఢీ కొనడంతో దెబ్బతిన్న కారు

మేదరమెట్ల, జూలై 25(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిలో చెన్నై వైపు వెళ్తున్న లారీ వెనుక టైరు బోల్టులు ఊడడంతో అదుపుతప్పి డివైడర్‌పై నుంచి చిలకలూరిపేట వైపు వెళ్లున్న కారును ఢీ కొంది. శుక్రవారం పల్నాడు జిల్లా దాచేపల్లి నుంచి పౌడర్ లోడుతో చెన్నై వెళ్తున్న లారీ తిమ్మనపాలెం సమీపంలో ఎడమ వైపు టైరుకు ఉన్న నట్లు ఊడాయి. దీంతో అదుపుతప్పి డివైడర్ పైగా అవతలివైపునకు వెళ్లి అటు వైపు నుంచి వస్తున్న కారును ఢీ కొంది. ఈ ప్రమాదంలో కారులోని, లా రీలోని వ్యక్తులకు ఎటువంటి గాయాలు కాలేదు. కారు మాత్రం దెబ్బతింది. మేదరమెట్ల పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

34 మంది ఐటీఐ విద్యార్థులకు ఉద్యోగాలు

ఒంగోలు విద్య, జూలై 25 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు సమీపంలోని శ్రీశివసాయి ఐటీఐలో శుక్రవారం నిర్వహించిన జాబ్‌మేళాలో 34మంది ఐటీఐ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. 56 మంది జాబ్‌మేళాకు హాజరు కాగా వారిలో 34 మంది ఉద్యోగాలకు పలు కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఎంపిక చేశారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు రూ.12నుంచి రూ.15 వేల వేతనం లభిస్తుందని కంపెనీ ప్రతినిధులు జయదేవ్, వెంకటరమణ తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర ఐటీఐ ట్రైనింగ్ ఆఫీసర్, జిల్లా అప్రంటీస్ అడ్వయిజర్ కె.కృష్ణమూర్తి, శ్రీశివసాయి ఐటీఐ కరస్పాండెంట్ కారుమూడి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఎం.ప్రభాకరరావు, ఆంజనేయులు, రాజేష్, రమ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు యూటీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా

ఒంగోలు విద్య, జూలై 25 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం శనివారం సాయంత్రం స్థానిక డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ అబ్దుల్ హై, డి.వీరాంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో టీచర్ల బదిలీలు, ఉద్యోగోన్నతుల ప్రక్రియ పూర్తయ్యి రెండు నెలలు కావొస్తున్నా ఇంత వరకు క్యాడర్ స్ట్రెన్త్, పోజిషన్ ఐడీలు రాని ఫలితంగా రెండు నెలలుగా టీచర్లకు జీతాలు లేవన్నారు. ఉపాధ్యాయులకు పెరిగిన బోధనేతర కార్యక్రమాలు తగ్గించాలని డిమాండ్లతో ధర్నా చేపట్టినట్లు తెలిపారు.

ఆయకట్టు చివరి భూములకూ సాగర్ నీరు

- **మంత్రి రవికుమార్**



మక్కెనవారిపాలెంలో స్కూలు విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన అనంతరం వారితో మాట్లాడుతున్న మంత్రి రవికుమార్

అద్దంకి,జూలై25(ఆంధ్రజ్యోతి): చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందిస్తామని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సంతమాగులూరు మండలంలోని మక్కెనవారిపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్య క్రమంలో మంత్రి రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మేజర్, మైనర్ కాలువలకు మరమ్మతులు, పూడికతీత పనులు పూర్తి చేశామన్నారు. ఇంకా కాలువలకు ఎక్కడైనా పూడిక తీత పనులు చేయాల్సి ఉంటే రైతులు సమాచారం అందిస్తే వెంటనే చేయిస్తామన్నారు. గత ఏడాది సొంత నిధులతో కాలువల పూడిక తీత పనులు చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా రైతులకు రవికుమార్ గుర్తు చేశారు.త్వరలో రైతుల ఖాతాలలో రైతు భరోసా డబ్బులను ప్రభుత్వం జమ చేస్తుందన్నారు.విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు.

మక్కెనవారిపాలెం యూపీ పాఠశాలలో 104 మంది విద్యార్థులకు, మక్కెనవారిపాలెం హైస్కూల్ లో 349 మంది విద్యార్థులకు సీఎస్ఆర్ నిధుల ద్వారా సైకిళ్ల పంపిణీ చేశారు. అద్దంకి నియోజకవర్గంలో 6 నుంచి 10 వ తరగతి చదువుతున్న 10 వేల మంది విద్యార్థులకు డిసెంబర్ నాటికి 10 వేల సైకిళ్ల పంపిణీ పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా సీఎస్ఆర్ నిధులతో సైకిళ్లు అందజేసిన కార్పొరేట్ సంస్థ ఉపాధ్యక్షుడు రఘురామ్‌ను మంత్రి రవికుమార్ అభినందించారు. మక్కెనవారిపాలెం హైస్కూల్ లో వాటర్‌ప్లాంట్ అవసరమని చెప్పటంతో వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అసంపూర్తి భవనాలు పూర్తి చేయటంతో పాటు అవసరమైతే అదనపు భవనాలు నిర్మిస్తామన్నారు. 30 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లను మంత్రి రవికుమార్ ప్రారంభించారు. 46 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లను మంత్రి అందజేశారు.

ఇంటింటికీ తిరిగి ఏడాదిలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను రవికుమార్ వివరించారు. ఈ కార్య క్రమంలో ఏఎంసీ చైర్మన్ తేలప్రోలు రమేష్, టీడీపీ నాయకులు మక్కెన జగదీష్, ఏలూరి శ్రీనివాసరావు, కోయి నరసింహారావు, బాషా, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

రక్షణ గోడ లేని కల్వర్టు

- **ప్రమాదాల బారిన వాహనదారులు**



దైవాలరావూరు - మేదరమెట్ల మధ్య రక్షణ గోడ పడిపోయి ప్రమాదకరంగా ఉన్న కల్వర్టు

మేదరమెట్ల, జూలై 25(ఆంధ్రజ్యోతి): మేదరమెట్ల నుంచి రాచపూడి వెళ్లే రోడ్డులో దైవాలరావూరు వద్ద కల్వర్టు రక్షణ గోడ పడిపోయి ప్రమాదకరంగా మారింది. మేదరమెట్ల నుంచి రావినూతల వెళ్లేటప్పుడు దైవాలరావూరు దాటగానే రోడ్డు మలుపు తిరుగుతుంది. ఆ మలుపులో ఉన్న కల్వర్టుకు ఉన్న రక్షణ గోడ పడిపోయి సుమారు ఐదు సంవత్సరాలు పైగా అయింది. కొత్తగా ఈ రోడ్డున వచ్చే ద్విచక్రవాహనదారులు, కార్లలో ప్రయాణించే వారు మలుపు వద్ద కల్వర్టు ఉన్న విషయం తెలియక ప్రమాదాలకు గురవుతున్నారు. కల్వర్టు గోడ పడిపోయిన చోట దాదాపు పది అడుగుల గొయ్యి ఉంది. పలువురు ద్విచక్రవాహన దారులు కింద పడడంతో తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాలు జరుగుతుండడంతో స్థానికులు కర్రలు పాతి వాటికి గుడ్డలు కట్టారు. నిత్యం ఈ రోడ్డులో తిరిగే వారు మినహా కొత్తగా వచ్చే వారు వేగం అదుపు కాక ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రోడ్డులో నిత్యం వందలాది వాహనాలు తిరుగుతుంటాయి. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి రక్షణ గోడ నిర్మించాలని వాహనచోదకులు కోరుతున్నారు.

అష్టలక్ష్మి ఆలయంలో విశేష పూజలు



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న మహిళా భక్తులు



ప్రత్యేక అలంకరణలో అద్దంకిలోని కన్యకాపరమేశ్వరి అమ్మవారు

పర్చూరు, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : తొలి శ్రావణ శుక్రవారం సందర్భంగా పర్చూరులో వేంచేసియున్న శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి సమేత అష్టలక్ష్మీ అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి మణిద్వీప వర్ణన పారాయణం, కల్యాణ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని అమ్మవారికి పూజలు చేసి భక్తిని చాటుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

వాసవి కన్యాకాపరమేశ్వరి ఆలయంలో

అద్దంకి,జూలై25(ఆంధ్రజ్యోతి): శ్రావణ శుక్రవారం పూజలను అద్దంకి పట్టణంలోని వాసవికన్యకాపరమేశ్వరి దేవాలయంలో వైభవంగా నిర్వహించారు. శ్రావణ మాసం తొలి శుక్రవారం సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

కాంట్రాక్టు విధానాలను ఉపసంహరించుకోవాలి

- **రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు**



సమావేశంలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

ఒంగోలు కలెక్టరేట్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): మునిసిపాలిటీల్లో కార్మికులను కాంట్రాక్టర్‌కు అప్పగించే విధానాలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని మునిసిపల్ కార్మికుల యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. ఒంగోలులోని సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం మునిసిపల్ కార్మికుల యూనియన్ జనరల్ బాడీ సమావేశం జి.నరసింహ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాటాడుతూ నెల్లూరు నగర పాలక సంస్థలో రెండు డివిజన్ల పరిధిలో వర్క్ అవుట్‌సోర్సింగ్ విధానాన్ని తీసుకువచ్చి చాపకింద నీరులాగా ఆప్కాస్‌ను ఎత్తివేసేందుకు ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ఈ విషయంలో ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద టెండర్లను పిలవడం దారుణంగా ఉందన్నారు. ఈనెల 12నుంచి రాష్ట్రవ్యాప్తంగా పారిశుధ్య కార్మికులు పది రోజుల పాటు సమ్మె చేయడం వల్ల ప్రభుత్వం సమస్యలను పరిష్కరించేందుకు ముందుకు వచ్చిందన్నారు. మంత్రి వద్ద జరిగిన చర్చల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే వచ్చేనెల 5వ తేదీ తర్వాత రిలే దీక్షలు చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు, కె.నాగభూషణం, జ్యోతిబసు, కె.సామ్రాజ్యం, రత్నకుమారి, కె.శ్రీనివాసరావు, విజయమ్మ, ఆనంద్, వై.రవి, ఎం.బాబు, జేమ్స్, వంశీ, మోహన్‌రావు పాల్గొన్నారు.

చెస్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఒంగోలు కలెక్టరేట్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల్లూరులో నిర్వహించిన చెస్ పోటీల్లో ఒంగోలు నగరం లాయర్‌పేటలోని నారాయణ సీవో అండ్ ఒలంపియాడ్ స్కూలు విద్యార్థులు విజయకేతనం ఎగు రవేశారు. ఈ పోటీల్లో బాలమ హేష్‌రెడ్డి ద్వితీయ, లక్కిరెడ్డి సుదీక్షరెడ్డిలు తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక స్కూలులో శుక్రవారం ప్రిన్సిపాల్ నా గూర్‌వలి, నారాయణ స్కూల్స్ జిల్లా ఏజీఎం నర్రావుల పెద్దిరెడ్డిలు విద్యార్థు లను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను విద్యపరంగానే కాకుండా క్రీడల్లో కూడా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

కొత్తపట్నం, జూలై 25(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మహిళ మృతి చెందారు. ఈతముక్కల ఎస్సీ కాలనీకి చెందిన భార్యభర్తలు రూబేను, లుథియా ప్రతిరోజూ మోటార్‌సైకిల్‌పై బేల్దారు పను లకు ఒంగోలుకు వస్తుంటారు. ఈ నెల 24వ తేదీన ఉదయం పనికి పోతుం డగా సంకువానికుంట వద్ద వారి వాహనానికి అడ్డుగా పంది రావటంతో ఇద్ద రూ కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో ఇద్దరి గాయాలయ్యాయి. అయితే తీవ్రంగా గాయపడిన లుథియాను మెరుగైన వైద్యం కోసం గుంటూరు జీ జీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం చనిపోయిం ది. కొత్తపట్నం ఎస్ఐ సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు మల్లవరంలో ఎమ్మెల్యే, జేసీ పర్యటన

మద్దిపాడు, జూలై 25(ఆంధ్రజ్యోతి): మద్దిపాడు మండలం మల్లవరం గ్రామంలోని గుడిమెట్ల మరియమ్మ కుటుంబాన్ని జాయింట్ కలెక్టర్ గోపా లకృష్ణ దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం 8 గంట లకు మరియమ్మ ఇంటి వద్ద జరిగే కార్యక్రమానికి ఎమ్మెల్యే బీఎన్.విజయ్ కుమార్, జేసీ ఆర్.గోపాలకృష్ణ హాజరవుతారని తహసీల్దార్ ఆదిలక్ష్మి, ఎంపీడీ వో వి.జ్యోతి శుక్రవారంఒక ప్రకటనలో తెలిపారు. మండల అధికారులు హా జరుకావాలని వారు కోరారు.

ఏకేయూ పీజీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

ఒంగోలు(విద్య), జూలై25(ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం పరిధి లోని పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదటి సెమిస్టర్ ఫలితా లను శుక్రవారం సాయం త్రం స్థానిక యూనివర్సి టీలో వైస్ చాన్స్‌లర్ డీవీ ఆర్.మూర్తి విడుదల చేశారు. 2024-2025 విద్యా సంవత్సరానికి సంబంధిం చి మొదటి సెమిస్టర్ పరీక్షలకు 1025మందికి 932మంది పరీక్షలకు హా జరయ్యారు. వీరిలో 752 మంది (80.7శాతం) ఉత్తీర్ణులైనట్లు ఆయన చెప్పా రు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ బి.హరిబాబు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సోమ శేఖర్, వి.భారతీదేవి, ఆర్.శ్రీనివాస్, శివరామ్, సిబ్బంది పాల్గొన్నారు.

గుండ్లాపల్లి సచివాలయం తనిఖీ

మద్దిపాడు, జూలై 25 (ఆంధ్రజ్యోతి): గుం డ్లాపల్లి గ్రామ సచివాల యాన్ని ఎంపీడీవో వి. జ్యోతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం ఉద యం ఆమె 10.30 గంట లకు సచివాలయానికి చే రుకుని 11 గంటల వరకు అక్కడే ఉన్నారు. ఈక్రమంలో హాజరు పట్టీ తనిఖీ చేయగా సుమారు 9 రోజుల నుంచి గ్రామ కార్యదర్శి హాజరు వేసి ఉండకపోవడాన్ని గుర్తించారు. ఫోన్ ద్వారా ప్రయత్నించినా అందుబాటులోకి రాలేదు. అనంతరం సిబ్బంది హాజరు పరిశీలించగా పలువురు ఉద్యోగులు విధులకు ఆలస్యంగా రావడం పట్ల ఎంపీడీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆన్‌లైన్‌లో నమోదైన హాజరును ప రిశీలించి సిబ్బందికి వేతనాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. పంచాయ తీ కార్యదర్శికి షోకాజ్ నోటీస్ ఇస్తామని, దానికి స్పందించకపోతే ఉన్నతాధి కారులకు సరెండర్ చేస్తామని ఎంపీడీవో పేర్కొన్నారు.



అద్దంకిలోని విద్యానగర్‌లో కళాశాలలు, పాఠశాలలు ఉన్నప్రాంతంలో డ్రోన్ తీసిన ఫొటోలు

కళాశాలలు, పాఠశాలల పరిసరాలలో డ్రోన్‌తో నిఘా

అద్దంకి,జూలై25(ఆంధ్రజ్యోతి): కళాశాలలు, పాఠశాలల పరిసర ప్రాంతాలలో డ్రోన్ ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు సీఐ సుబ్బరాజు తెలిపారు. శుక్రవారం అద్దంకి పట్టణంలోని విద్యానగర్ లోని పలు కళాశాలలు, పాఠశాలు, ప్రకాశం ప్రభుత్వ జూనియర్ కళాశాల, హైస్కూల్ తదితర ప్రాంతాలలో డ్రోన్‌తో పరిశీలన చేసినట్లు తెలిపారు. అనుమానితులు ఉంటే వెంటనే అదుపులోకి తీసుకుంటామని తెలిపారు.



గన్నవరం రోడ్డుపై ఏర్పడిన గుంతలలో నిలిచిన వర్షపునీరు

గుంతలతో ప్రయాణం నరకం

మార్టూరు, జూలై25 (ఆంధ్రజ్యోతి): మార్టూరు నుంచి గన్నవరం వెళ్లాలంటే ప్రయాణం ప్రమాదకరంగా మారింది.ముఖ్యంగా మార్టూరు వాగుపై ఉన్న బ్రిడ్జినుంచి బొబ్బేపల్లిదండుదారి వరకు రోడ్డుపై గుంతలు ఏర్పడి ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వం రోడ్డుపై గుప్పెడు మట్టికూడా వేయకపోవడంతో చిన్న గుంతలు పెద్ద చెరువుల్లాగా మారిపోయాయి.రోజూ ఈ రోడ్డు నుంచి గన్నవరం, బొబ్బేపల్లి, పూనూరు గ్రామాల వాసులు వివిధ రకాలైన పనుల నిమిత్తం మార్టూరుకు ద్విచక్రవాహనాల్లో, కారుల్లో వస్తుంటారు. అయితే రోడ్డు బాగాలేకపోవడంతో వారు ఈ రోడ్డు మీదుగా ప్రయాణం మానుకున్నారు. ఇక మార్టూరు గ్రామ పంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీ గన్నవరం రోడ్డులో ఉండటంతో,అక్కడ దాదాపుగా 200 కుపైగా నివసిస్తున్న కుటుంబాలు వారు మార్టూరు రావాలంటే నానా ఇబ్బంది పడుతున్నారు.దానికి తోడు వారం రోజులు నుంచి వర్షాలు కురుస్తుండటంతో రోడ్డుపై గుంతలలో నీరు చేరాయి. దీంతో వాహనదారులు ఆగుంతలతో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి సమయంలో అయితే వాహనదారులు మరింతగా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

నిందితులను పట్టుకునేందుకు పోలీసుల తీవ్ర ప్రయత్నాలు

అద్దంకి,జూలై25(ఆంధ్రజ్యోతి): బెంగళూరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, తండ్రీ కొడుకులు వీరాస్వామిరెడ్డి, ప్రశాంత్‌రెడ్డిల హత్య కేసులో నిందితులను పట్టుకునేందుకు పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కిడ్నాప్ జరిగిన సమయంలో నర్సరావుపేటలో లభ్యమైన సీసీ టీవీ ఫుటేజ్‌లో ఎవరెవరు ఉన్నారో పోలీసులు స్పష్టంగా గుర్తించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో నిందితుల వివరాలపై పూర్తి స్పష్టతతో ఉన్న పోలీసులు వారి ఆచూకీపై దృష్టి సారించారు. అదే సమయంలో చిలకలూరిపేట వద్ద కారు స్వాధీనం చేసుకోవటం, గుంటూరు రైల్వే స్టేషన్‌లో కూడా కొంత మేర సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను పట్టుకునేందుకు 5 బృందాలుగా ఏర్పడి హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాలలో గాలిస్తున్నట్లు సమాచారం. పోలీస్‌లు ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిందితులను పట్టుకునే పనిలో ఉన్నారు. నిందితులు తమ బంధువులతో టచ్‌లో ఉండే అవకాశం ఉండటంతో అటు వైపు నుంచి కూడా నిశితంగా పరిశీలిస్తున్నారు. మరో రెండు, మూడు రోజులలో నిందితులను పట్టుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

మెడికల్ ప్రాక్టీషనర్లు

(5వ పేజీ తరువాయి)

ముదిరిపోయిన తర్వాత ఆర్ఎంపీలు చేతులు ఎత్తేస్తున్నారు. అప్పుడు వైద్యశాలలకు వెళ్తుండగా రోగులు మరణిస్తున్నారు. రోగం ఒకటైతే ఆర్ఎంపీలు వాడిన మందుల ప్రభావంతో సరికొత్త రోగం సోకిందని వైద్యులు గుర్తిస్తున్నారు. సీజన్‌ల వ్యాధులతో వచ్చే రోగులే లక్ష్యంగా ఆర్ఎంపీలు ఇష్టారీతిన వైద్యం అందిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. రోగ లక్షణం గుర్తించికుండా స్టెరాయిడ్స్ ఇస్తూ తాత్కాలిక ఉపశమనం కలిగిస్తున్నారని వైద్యులు చెప్తున్నారు. అది చివరకు ముదిరి రోగి ప్రాణాలపైకి వస్తోందంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వైద్యం అందిస్తున్న ఆర్ఎంపీలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. వారిని పర్యవేక్షించాల్సిన డీఎంహెచ్‌వో వంటి వారు సైతం చూసీచూడనట్లుగా ఉంటున్నారు. వైద్యశాఖాధికారుల సూచనలతో విజిలెన్స్ అధికారులు దాడులు చేయాల్సి ఉన్నా ఇంతవరకు ఎక్కడా ఆ దాఖలాలే లేవు.

- చేబ్రోలులో 26 ఏళ్ల మహిళ జ్వరంతో స్థానికంగా ఆర్ఎంపీని ఆశ్రయించి చికిత్స తీసుకున్నారు. ఆర్ఎంపీ వైద్యం వికటించి చివరకు రక్తపు వాంతులు కావడంతో జీజీహెచ్‌కు తరలించారు. గంటల వ్యవధిలోనే ఆమె మృతి చెందింది.
- దుగ్గిరాలకు చెందిన ఓ బాలిక ఇటీవల వాంతులు, విరేచనాలతో స్పృహ కోల్పోగా తెనాలిలోని జిల్లా ప్రభుత్వవైద్యశాలకు కుటుంబసభ్యులు తీసుకువచ్చారు. ఆర్ఎంపీ మూడు రోజులుగా చికిత్స చేసినా తగ్గలేదని వైద్యులకు వివరించారు. దీంతో బాలికను గుంటూరు పెద్దాస్పత్రికి తరలించినా ప్రాణాలు దక్కలేదు.

తల్లికేనా వందనం

(5వ పేజీ తరువాయి)

వారంతా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అమలుకు నోచుకోని మంత్రి లోకేశ్ హామీ..

తల్లి మృతి చెందితే తండ్రి బ్యాంకు ఖాతాల్లోకి పథకం డబ్బును జమ చేస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. అయితే ఈ హామీ అమలు కాకపోవడంపై లబ్ధిదారుల నుంచి విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఉదాహరణకు బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలో తల్లిని కోల్పోయిన విద్యార్థులు 20 మంది దాకా ఉన్నారని తల్లికి వందనం పథకం కోసం వారి తండ్రులు అర్జీలు దాఖలు చేసినట్లు సమాచారం. అంటే మూడు జిల్లాల పరిధిలోని 20 నియోజకవర్గాల్లో ఎంతమంది ఉంటారో తెలియాల్సి ఉంది. ఒక్కో గ్రామంలో ఇద్దరు ముగ్గురు ఇలాంటి వారు ఉన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో తండ్రి ఖాతాకు నగదు జమ చేశారని అయితే ఈ ప్రభుత్వంలో అది అమలు కాలేదని పలువురు వాపోతున్నారు.

పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగించుకోండి

అద్దంకిటౌన్, జూలై 25(ఆంధ్రజ్యోతి): రాయితీపై అందించే ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకాన్ని గ్రామంలో అవకాశం ఉన్న ప్రజలందరూ సద్వినియోగపర్చుకోవాలని ఎంపీడీవో బత్తిన సింగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని జార్లపాలెం సచివాలయంలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకంపై గ్రామస్థులకు అ వగాహన కల్పించారు. అనంతరం చెరువుకొమ్ముపాలెంలో గ్రావెల్ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు.

అవీ.. ఇవీ



పర్చూరులో శ్రీ అభయాంజనేయస్వామిని దర్శించుకొని పూజలు చేస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

అభయాంజనేయస్వామి ఆలయంలో ఆర్థిక మంత్రి ప్రత్యేక పూజలు

పర్చూరు, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : పర్చూరు వైజంక్షన్‌లో 92 అడుగుల శ్రీ అభయాంజనేయ స్వామివారిని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రి, ఎమ్మెల్యేను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు మేళతాళాలు, పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మంత్రి, ఎమ్మెల్యేలను దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుంజి వెంకట్రావు, మండలపార్టీ అధ్యక్షుడు షేక్.షంషుద్దీన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసరావు, ఆలయ కమిటీ ప్రతినిధులు కోటా హరిప్రసాద్, కఠారి సురేంద్రబాబు, పెద్ద ఎత్తున పార్టీశ్రేణులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

పారదర్శకంగా అర్జీల పరిష్కారం

● ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నట్లు ఎమ్మెల్యే కొండయ్య చెప్పారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌కు ఎమ్మెల్యే హాజరై అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. అయితే అవగాహన లేమితో పదే పదే అర్జీలు అందించాల్సిన అవసరం లేదని సూచించారు. అందిన అర్జీలు ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ప్రజలనుంచి 210 అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బ్యాంక్‌ల మేనేజర్లతో మాట్లాడుతున్న సీఐ సుబ్బరాజు

బ్యాంక్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

అద్దంకి,జూలై25(ఆంధ్రజ్యోతి): బ్యాంక్‌ల వద్ద ఖచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సీఐ సుబ్బరాజు అన్నారు. అద్దంకి పట్టణంలోని పలు బ్యాంక్‌ల మేనేజర్‌లు, సిబ్బందితో శుక్రవారం సాయంత్రం సీఐ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ బ్యాంక్‌లలో పెద్ద మొత్తంలో నగదు డ్రా చేసుకొని వెళ్లే సమయంలో దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా బ్యాంక్ బయట పరిసర ప్రాంతాలు కూడా కనిపించేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. వృద్ధులు బ్యాంక్‌కు పెద్ద మొత్తంలో నగదు డ్రా చేసుకునేందుకు వస్తే ఖచ్చితంగా రెండవ వ్యక్తిని తోడు తీసుకువచ్చుకునేలా చెప్పాలన్నారు. బ్యాంక్ పరిసర ప్రాంతాలలో అనుమానితులను గుర్తిస్తే వెంటనే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.



దాతను సత్కరిస్తున్న జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం కేవీ శ్రీనివాసరావు

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

అద్దంకిటౌన్, జూలై 25(ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం అని జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో మండలంలోని చక్రాయపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు బీరువా బహూకరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రోటరీ క్లబ్ కార్యదర్శి ఆళహరి హరి ప్రసాద్ తండ్రి వెంకటసుబ్బారావు జ్ఞాపకార్థం పాఠశాలకు 7వేల రూపాయలు విలువ చేసే బీరువాను అందజేశారు. ఈ సందర్భంగా దాత హరిప్రసాద్‌ను పాఠశాల హెచ్ఎం పసుమర్తి అనూష, హెచ్ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు

నేడు చీరాల కౌన్సిల్ అత్యవసర సమావేశం

చీరాల, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : చీరాల మున్సిపల్ అత్యవసర కౌన్సిల్ సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు కమిషనర్ అబ్దుల్ రషీద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే చైర్మన్‌గా మించాల సాంబశివరావు అధ్యక్షతన నిర్వహించే మొదటి సమావేశం కావడంతో కౌన్సిల్‌పై సభ్యుల్లో ఆసక్తి నెలకొంది. అజెండాలో 54 అంశాలు ఉంచినట్లు అధికారులు ఇప్పటికే తెలిపారు.

అసంపూర్తి భవనాలు- అవస్థల్లో ఉద్యోగులు

● గత వైసీపీ ప్రభుత్వం బిల్లులు ఇవ్వకపోవడంతో నిలిపివేసిన కాంట్రాక్టర్‌లు ● రెండేళ్లుగా వెక్కిరిస్తున్న సచివాలయాల పనులు

అద్దంకి, జూలై25(ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వంలో ఆర్భాటంగా నిర్మాణ పనులు ప్రారంభించిన సచివాలయ భవనాలు, రైతు సేవా కేంద్రాల భవనాల పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. సంబంధిత కాంట్రాక్టర్‌లకు అప్పటి ప్రభుత్వం బిల్లులు నిలిపివేయటంతో గత రెండేళ్లుగా వెక్కిరిస్తూ దర్శనమిస్తున్నాయి. అద్దంకి మండలంలోని మోదేపల్లి సచివాలయ భవనం, రైతు భరోసా కేం ద్రం(ప్రస్తుతం రైతు సేవా కేంద్రం) భవనాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం పక్కన పనులు ప్రారంభించారు. అయితే శ్లాబులు మాత్రమే వేశారు. బిల్లులు ఆలస్యం కావటంతో పనులు నిలిపివేశారు. దీంతో స్థానికులు వాటిని పశుశాలలు గా మార్చారు. సచివాలయ భవనంలో గేదెలను కట్టి వేస్తుండగా, రైతు సేవా కేం ద్రంలో గొర్రెల మందను తోలుతున్నారు. దీంతో అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలు పశుశాలలుగా దర్శనమిస్తున్నాయి ఇలా అద్దంకి నియోజకవర్గంలో సుమారు 40 కు పైగా సచివాలయ, రైతు సేవా కేం ద్రాల భవనాలు వివిధ స్థాయిలలో నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా అసంపూర్తి భవనాలను పూర్తి చేయటంపై ఇంకా దృష్టి సారించలేదు. దీంతో ఆయా కార్యాలయం లను అద్దె భవనాలలో, ఇరుకు గదులలో నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అసంపూర్తి భవనాల నిర్మాణ పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



మోదేపల్లిలో నిర్మాణ పనులు ఆగిపోయిన సచివాలయ భవనం (ఇన్‌సెట్లో) కట్టివేసి ఉన్న గేదెలు

చివరి ఆకు వరకూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

● ఇడుపులపాడులో పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభంలో ఏలూరి

ఇంకొల్లు,జూలై 25,(ఆంధ్రజ్యోతి): ప్రతి రైతు వద్ద ఉన్న పొగాకును చివరి ఆకువరకు కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని, ఏ రైతు అధైర్యపడవద్దని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.మండలంలోని ఇడుపులపాడులో శుక్రవారం పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు రైతులు సమయమనం పాటించి తమ పొగాకు విక్రయించుకోవాలన్నారు. ఎటువంటి ఆపోహలు పెట్టుకోవద్దని రైతులకు ధైర్యం చెప్పారు.దుద్దుకూరు గ్రామ పొగాకు రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. 20 శాతంలోపు తేమశాతం ఉన్న పొగాకు మాత్రమే కొనుగోలు కేంద్రానికి తెచ్చుకోవాలని సూచించారు. ఓ రాజకీయ పార్టీ తమ స్వార్థం కోసం పత్రికను అడ్డుపెట్టుకొని రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం మానుకోవాలన్నారు.రైతులు అధికారులకు సహకరించి పంటను విక్రయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్చూరు మార్కెట్ యార్డు చైర్మన్ గుంజి వెంకట్రావు, మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ, ఇంకొల్లు మండల అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కరి శ్రీనివాసరావు, పాలేరు రామకృష్ణ, సురేష్‌బాబు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.ఇంకొల్లు మండలానికి చెందిన 10 మంది వికలాంగులకు ట్రైసైకిళ్లను మంత్రి పయ్యావుల కేశవ్ అందజేశారు.



ఇడుపులపాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి

బర్లీ పొగాకు కొనుగోళ్లు



అద్దంకి మార్కెట్ యార్డులో పొగాకు కొనుగోళ్లను ప్రారంభిస్తున్న టీడీపీ నాయకులు

టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగినేని రామకృష్ణ

అద్దంకి,జూలై25(ఆంధ్రజ్యోతి): రైతులు వద్ద ఉన్న బర్లీ పొగాకు మొత్తం కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఏఎంసీ మాజీ చైర్మన్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగినేని రామకృష్ణ అన్నారు. పంగులూరు మండలంలోని రైతుల వద్ద ఉన్న పొగాకు కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో పంగులూరు, తూర్పు కొప్పెరపాడులలో ఉన్న గోడౌన్‌లు ఖాళీ లేకపోవటంతో అద్దంకి మా ర్కెట్ యార్డు ఆవరణలో నిల్వ చేసే విధంగా పంగులూరు మండలం రైతులకు సంబంధించిన పొగాకు కొనుగోళ్లు శుక్రవారం ప్రారంభించారు. కొనుగోళ్లను పంగులూరు తహసీల్దార్ సింగారావు, పంగులూరు, అద్దంకి మండల వ్యవసాయధికారులు సుబ్బారెడ్డి, వెంకటకృష్ణ, లక్ష్మి తదితరులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ధర్మవరపు నాగేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు కఠారి నాగేశ్వరరావు మండా నాగేశ్వరరావు, కరి పరమేష్, రావూరి రమేష్, కాకాని అశోక్, చాగంటి రాజేంద్ర ప్రసాద్, వడ్డవల్లి పూర్ణచంద్రరావు, పెంట్యాల రామాంజనేయులు, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో అవకతవకలు

గ్రామసభలో సామాజిక తనిఖీ బృందం వెల్లడి

బల్లికురవ, జూలై 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొప్పెరపాడు గ్రామంలో సామాజిక తనిఖీలకు సంబంధించిన గ్రామ సభ శుక్రవారం జరిగింది. ఈసందర్భంగా గత ఏడాది కాలంగా గ్రామంలో జరిగిన పనులకు సంబంధించి తనిఖీ బృందాలు పరిశీలన చేసి నివేదికలను గ్రామ సభలో చదివి వినిపించారు. ఈసందర్భంగా ఆడిట్ టీంలు లక్షల్లో అవకతవకలు జరిగిన్నట్లు గుర్తించి సభలో చెప్పారు. ఈసందర్భంగా గతంలో పనిచేసిన ఉపాధి క్షేత్ర సహాయకుడు పనులలో అవకతవకలకు పాల్పడ్డారని తనిఖీ బృందాలు తెలపగా వైసీపీ, టీడీపీ వర్గీయుల మధ్య కొంత సేపు వాదనలు జరిగాయి.

2019లో చనిపోయిన దమ్ము నారాయణమ్మకు 2024లో మస్టర్లు వేసి డబ్బులు డ్రా చేశారని, 14 ఎళ్ల క్రితం వివాహం జరిగి వేరే గ్రామంలో ఉన్న ఒక మహిళకు మస్టర్లు వేయటం, పనులలో కొలతలు లేకుండా డబ్బులు డ్రా చేయటం, బోగస్ మస్టర్లు పెద్ద ఎత్తున వేసి ఉన్నట్లు తనిఖీ బృందాలు గుర్తించాయి. ప్రజావేదికలో ఎస్ఆర్‌పీ తులసినాయక్, పరిశీలకులు కేవీరావు, ఏపీవో రమాదేవి, సర్పంచ్ వెంకాయమ్మ, ఉపసర్పంచ్ ప్రసన్నకుమారి తదితరులు పాల్గొన్నారు.



కొప్పెరపాడులో సామాజిక తనిఖీ గ్రామ సభలో పాల్గొన్న అధికారులు, తనిఖీ బృందాలు

మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురికి జరిమానా

అద్దంకి,జూలై22 (ఆంధ్రజ్యోతి): మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ముగ్గురిని అద్దంకి కోర్టులో శుక్రవారం హాజరు పరచగా న్యాయాధికారి అఖిల రూ. 20 వేల జరిమానా విధించినట్లు సీఐ సుబ్బరాజు తెలిపారు. హైదరాబాద్ నుంచి చెన్నై వెళ్తున్న లారీ డ్రైవర్‌పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయాధికారి అఖిల 10 వేల రూపాయల జరిమానా విధించారు. మరో ఇద్దరు ద్విచక్ర వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా 5 వేల రూపాయలు చొప్పున జరిమానా విధించినట్లు సీఐ సుబ్బరాజు తెలిపారు.

బెల్ట్ షాపులపై దాడులు

అద్దంకి,జూలై25(ఆంధ్రజ్యోతి): మండలంలోని రెండు గ్రామాలలో బెల్ట్ షాపులపై దాడులు చేసి ఇద్దరిని అరెస్ట్ చేసి 23 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు అద్దంకి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్‌చార్జి సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. వెంకటాపురంలో 11 , ధర్మవరంలో 12 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

అప్రమత్తంగా ఉండాలి

అద్దంకి,జూలై25(ఆంధ్రజ్యోతి): విద్యార్థినులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని శక్తి యాప్ బృందం చీరాల డివిజన్ ఎస్సై హరిబాబు అన్నారు. అద్దంకి పట్టణంలోని ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, బెల్ అండ్ బెనెట్ పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధానంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి వివరించారు. ఎస్సై నరసింహ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్యశిబిరం

యద్దనపూడి(మార్టూరు), జూలై25(ఆంధ్రజ్యోతి):యద్దనపూడి మండలంలోని పూనూరు జడ్పీ హైస్కూల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థులు కాటూరి హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ శిబిరంలో అన్నిరకాల రోగాలకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేస్తారని తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

చినగంజాం, జూలై 25(ఆంధ్రజ్యోతి) : అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ బాపట్ల వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు మోటుమర్రి రామసుబ్బారావు, పార్టీ సీనియర్ నాయకులు సందు శ్రీనివాసరావులు అన్నారు. చినగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని చినగంజాం, పూలవారిపాలెం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శుక్రవారం టీడీపీ నాయకులు నిర్వహించారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని నాయకులు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలో అందించిన పాలనతో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించి, కరపత్రాలను పంపిణీ చేశారు.

కార్యక్రమంలో టీడీపీ నాయకులు టీ.జయరావు, భయ్యా సతీష్‌కుమార్, ధర్మవరపు ఏసునారాయణ, మాచిరాజు సత్యనారాయణ, వలిశెట్టి మహేష్‌బాబు, గంటా నరసింహారావులు పాల్గొన్నారు.



చినగంజాంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

విద్యుదాఘాతానికి రెండు గేదెలు మృతి

మార్టూరు,జూలై25(ఆంధ్రజ్యోతి):మండలంలోని నాగరాజుపల్లి గ్రామ శివార్లలో విద్యుత్ లైన్లు మరమ్మతులు చేస్తుండగా పొలంనుంచి ఇంటికి వస్తున్న రెండు గేదెలకు విద్యుత్ తీగలు తగిలి మృతిచెందాయి. ఈ సంఘటన శుక్రవారం సాయంత్రం జరిగింది. గ్రామంలోని జొన్నాదుల నాగేశ్వరరావుకు చెందిన రెండు గేదెలను కుటుంబసభ్యులు పొలంనుంచి ఇంటికి తోలుకువస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. మృత్యువాత పడిన వాటి విలువ రెండు లక్షల రూపాయలు అని బాధితులు నాగేశ్వరరావు కన్నీరు మున్నీరు అయ్యారు.ఇదిలా ఉండగా ప్రమాదం జరిగిన విషయం తెలియగానే సంఘటనా స్థలానికి విద్యుత్ ఏఈ కిరణ్ కుమార్ సిబ్బందితో వచ్చారు.ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. విద్యుత్ ఎల్‌టీ లైను తీగలు తెగి కిందకు పడటంతో ప్రమాదం జరిగిందని తెలిపారు. బాధితులకు విద్యుత్ డిపార్ట్‌మెంట్ తరపున సాయం అందించేందుకు ఉన్నత అధికారులకు నివేదికను పంపిస్తామని ఆయన తెలిపారు.



గజ ఈతగాళ్లతో మాట్లాడుతున్న ఎస్సై చంద్రశేఖర్

పర్యాటకుల సంరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలి : ఎస్ఐ

● అలల తాకిడికి కొట్టుకుపోతున్న ముగ్గురిని రక్షించిన పోలీసులు

వాడరేవు(చీరాల), జూలై 25 (ఆంధ్రజ్యోతి) : పర్యాటకుల సంరక్షణకు గజ ఈతగాళ్లు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఈపూరుపాలెం ఎస్సై చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం మార్టూరుకు చెందిన సుమారు 1000 మంది పర్యాటకులు వాడరేవు పవిత్ర స్నానాలకు వచ్చారు. ఈక్రమంలో ప్రమాదవశాత్తు అలల తాకిడికి ముగ్గురు కొట్టుకు పోతుండగా, అప్పటికే డ్రోన్ కెమెరాతో పర్యవేక్షిస్తున్న ఎస్సై చంద్రశేఖర్ అప్రమత్తమై వెంటనే గజ ఈతగాళ్లు, పోలీసుల సహాయంతో వారిని రక్షించి సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు.



గొలుసు దొంగల వివరాలను వెల్లడిస్తున్న చీరాల డీఎస్పీ మొయిన్, అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు తదితరులు

గొలుసు దొంగల అరెస్టు

● 58 గ్రాముల బంగారం స్వాధీనం

మేదరమెట్ల, జూలై 25(ఆంధ్రజ్యోతి): ఒంటరిగా ఉన్న మహిళలను టార్గెట్ చేసి వారి మెడలలో బంగారు గొలుసులను అపహరిస్తున్న ఇద్దరు దొంగలను పోలీసులు అరెస్టుచేశారు. బాపట్ల జిల్లాలోని కొరిశపాడు, వేమూరులలో ఇద్దరు మెడలలో బంగారు గొలుసులను దొంగిలించిన స్నాచర్లను పోలీసులు అధునాతన టెక్నాలజీని ఉపయోగించి పట్టుకున్నారు. వివరాలల్లోకి వెళితే కొరిశపాడు గ్రామంలో టిఫెన్ సెంటర్ నడుపుతున్న గోలి సత్యవతి మెడలో 28 గ్రాముల బంగారు గొలుసు లాక్కెళ్లారు. వేమూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళ మెడలో గొలుసును లాక్కెళ్లరు. గుంటూరుకు చెందిన మేకల హరిష్, షేక్ యాశిన్‌లు ఒక ముఠాగా ఏర్పడి రాత్రి 10 గంటల తరువాత, ఉదయం 7 గంటల లోపు జన సంచారం తక్కువగా ఉన్న సమయంలో ఒంటరిగా ఉన్న మహిళలను గుర్తించి వారి మెడలో ఉన్న బంగారు గొలుసులను దొంగిలించి ముందుగానే సిద్ధంగా ఉంచిన మోటర్ సైకిళ్లపై పరారయ్యేవారు. వీరు దొంగతనానికి డ్యూక్ మోటార్ సైకిల్‌ను ఉపయోగించేవారు. ఈ మోటార్ సైకిల్‌ను తాత్కాలికంగా కారు డ్రైవర్‌గా పని చేసే హరిష్ యాశిన్‌కు కొనిపెట్టారు. దొంగతనం జరిగిన రోజు బాపట్ల ఎస్పీ తుషార్ డూడీ అన్ని పోలీస్‌స్టేషన్‌లను అప్రమత్తం చేయడంతో పాటు సాంకేతిక అంశాలు అన్ని పరిగణనలోకి తీసుకున్నారు. చీరాల డీఎస్పీ మొయిన్ ఆధ్వర్యంలో అద్దంకి రూరల్ సీఐ డి. మల్లికార్జునరావు, కొరిశపాడు ఎస్ఐ వై. సురేష్ , మేదరమెట్ల ఎస్ఐ మహమ్మద్ రఫీ, పంగులూరు ఎస్ఐ వినోద్‌బాబులను ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేశారు. దొంగల ఆచూకీ కోసం గాలిస్తుండగా మంగళగిరి ఫ్లైవోవర్ వద్ద డ్యూక్ మోటార్ సైకిల్‌పై వస్తుండగా నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రెండు బంగారు గొలుసులను స్వాధీనం చేసుకున్నట్లు చీరాల డీఎస్పీ మొయిన్ తెలిపారు. సుమారు 4.5 లక్షల విలువైన 58 గ్రాముల బంగారంతో పాటు డ్యూక్ మోటర్ సైకిల్‌ను కూడా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. చాకచక్యంగా దొంగలను పట్టుకున్న అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు, కొరిశపాడు,మేదరమెట్ల, జె. పంగులూరు ఎస్ఐలతో పాటు హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్, నాగరాజు, కానిస్టేబుల్ ముత్తయ్యలకు బాపట్ల ఎస్పీ తుషార్ డూడీ ప్రకటించిన నగదు పురస్కారాలను చీరాల డీఎస్పీ అందజేశారు.



పోగొట్టుకున్న బంగారాన్ని ప్రయాణికురాలికి అందజేస్తున్న ఆర్టీసీ డీఎం రామ్మోహనరావు

బస్సులో పోగొట్టుకున్న బంగారు గొలుసు అప్పగింత

అద్దంకి,జూలై25(ఆంధ్రజ్యోతి): బస్సులో పోగొట్టుకున్న బంగారాన్ని ప్రయాణికురాలికి అప్పగించారు. ఆర్టీసీ అధికారుల కథనం మేరకు విజయవాడ కృష్ణలంకకు చెందిన చంద్రకళ, చెన్నమ్మలు శుక్రవారం సాయంత్రం అద్దంకి నుంచి దర్శి వెళ్లే సమయంలో సీటు వద్ద బంగారం గొలుసు పోగొట్టుకున్నారు. దర్శిలో బస్ దిగిన తరువాత గుర్తించిన చంద్రకళ వెంటనే ఆర్టీసీ ఎంక్వయిరీకి ఫోన్ చేసి కండక్టర్ వివరాలు తెలుసుకొని ఫోన్ చేశారు. కండక్టర్ వెతకగా మహిళలు కూర్చున్న సీటు వద్ద బంగారం గొలుసు పడి ఉంది. దీంతో బంగారం గొలుసుని దాచి బస్సు పొదిలి వెళ్లి తిరిగి అద్దంకి వచ్చిన తరువాత డీఎం రామ్మోహనరావు సమక్షంలో పోగొట్టుకున్న బంగారాన్ని ప్రయాణికురాలికి శు క్రవారం రాత్రి అందజేశారు. ఈ సందర్భంగా నిజాయితీతో సుమారు లక్షన్నర రూపాయల విలువైన సుమారు 12 గ్రాముల బంగారం గొలుసును అందజేసిన కండక్టర్ సుజాత, డ్రైవర్ గిరిరాజులను డీఎం రామ్మోహనరావు, ప్రయాణికులు అభినందించారు.

కూరగాయల లారీ బోల్తా

మేదరమెట్ల, జూలై 25(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిలో మేదరమెట్ల సమీపంలోని తమ్మవరం ఫ్లైవోవర్‌పై డ్రైవర్ నిద్రమత్తులో డివైడర్‌ను ఎక్కించడంతో లారీ బోల్తా పడింది. శుక్రవారం వేకువజామున బెంగళూరు నుంచి క్యాబేజీ లోడుతో విజయవాడవైపు వెళ్తున్న లారీని నడుపుతున్న డ్రైవర్ నిద్రపోయి రోడ్డు మధ్యనున్న డివైడర్‌ను ఎక్కించడంతో బోల్తా పడింది. అందులో ఉన్న ముగ్గురు వ్యక్తులకు ఎటువంటి ప్రమాదం జరగలేదు. లారీ డ్రైవర్ విజయ్ అక్కడ నుంచి పరారయ్యాడు.



విద్యుత్ షాక్‌తో మృతిచెందిన గేదెలు